# పౌర సమాజానికి దూరంగా 'థర్డ్ జెండర్' అభాగ్యులు !

## (17 మే 'అంతర్జాతీయ హోమోఫోబియా వ్యతిరేక దినం' సందర్భంగా)

'ఇంటర్నేషనల్ లెస్బియన్ అండ్ గే అసోసియేషన్ (ఐయల్‌జిఏ)'తో పాటు 'ఇంటర్నేషనల్ గే అండ్ లెస్బియన్ హ్యూమన్ రైట్స్ కమిషన్' సంయుక్తంగా 17 మే 2005న ప్రారంభించిన 'అంతర్జాతీయ హోమోఫోబియా వ్యతిరేక దినం' సందర్భంగా ట్రాన్స్‌జెండర్ (లింగ మార్పిడి) వర్గ పౌరులు ఎదుర్కొంటున్న వివక్ష, చిన్న చూపు, నిరాదరణ, ఎగతాళికి గురి కావడం, పరుష మాటలను ప్రయోగించడం, భౌతిక దాడులు చేయడం, హింసాత్మక పోకడలకు వ్యతిరేకంగా లోతైన అవగాహన కల్పించుట జరుగుతోంది. 17 మే 1990న ఐరాస, డబ్ల్యూహెచ్‌ఓ నిర్ణయం ప్రకారం హోమోసెక్సువాలిటీ (స్వలింగ సంపర్కం) అనేది మానసిక రుగ్మత కాదని తీర్మానించడానికి గుర్తుగా 17 మే రోజును ఈ దినం పాటించుట జరుగుతున్నది. ఫ్రాన్స్ లాంటి దేశాలు ఏక-లింగ లైంగిక సంపర్క వ్యక్తుల (సేమ్ సెక్స్) మధ్య వివాహాలను కూడా అనుమతించడం జరిగింది. హోమోఫోబియా, బయోఫోబియా, ట్రాన్స్‌ఫోబియా వర్గ ప్రజల సమస్యల్ని అర్థం చేసుకొని, వారి మానవ హక్కులకు విఘాతం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలనే సందేశాన్ని ఈ వేదిక కల్పిస్తున్నది. లెస్బియన్, గే, బయోసెక్సువల్, ట్రాన్స్‌జెండర్లు (యల్‌జిబిటి) స్వతంత్రంగా, స్వేచ్ఛగా జీవించలేక పోతున్నారని, వీరిని నేరస్థులుగా చూసే దేశాలు కూడా ఉన్నాయని తెలుసుకోవాలి.

### సమాజానికి దూరంగా యల్‌జిబిటీ వర్గాలు:

యల్‌జిబిటి వర్గ ప్రజలు సభ్య సమాజానికి దూరంగా, పలు మానసిక సమస్యలతో సతమతం అవుతూ, అనునిత్యం భయం భయంగా బతుకుతున్నారని, దీనినే హోమోఫోబియా అంటారని తెలుసుకోవాలి. లెస్బిఫోబియా, గేఫోబియా, బయోఫోబియా, ట్రాన్స్‌ఫోబియా లాంటివి అన్నీ హోమోఫోబియా పరిధిలోకి వస్తాయని అర్థం చేసుకోవాలి. యల్‌జిబిటి వర్గానికి చెందిన ప్రజల్ని ఆదరించడం, పరుషంగా మాట్లాడక పోవడం, సున్నతంగా ప్రవర్తించడం, సాధారణ జన జీవన స్రవంతిలో కలుపుకోవడం, వారి హక్కుల్ని కాపాడటం, వారితో స్నేహితుల్లా మెలగడం, వారికి అన్ని వసతులు కల్పించడం, సాధారణ మనుషులుగా చూడడం, సంఘీభావాన్ని తెలియచేయటం లాంటి కార్యక్రమాలను చేపట్టాలి. అంతర్జాతీయ హోమోఫోబియా వ్యతిరేక దినం – 2024 నినాదంగా 'ఎవ్వరినా నిర్లక్ష్యం చేయవద్దు : అందరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం' అనే అంశాన్ని తీసుకున్నారు. హోమోఫోబియాకు లోనైన ప్రజల్లో మానసిక ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కూడా రావచ్చని మనందరం గమనించి వారి మానవ హక్కులను గౌరవించాలి.

### ఇండియాలో థర్డ్ జెండర్ భావన అధికం:

ఇండియాలో 2.5 మిలియన్ల యల్‌జిబిటి వర్గ ప్రజలు ఉన్నారని, అనేకులు బయటకు చెప్పడానికి భయపడుతూ, హోమోఫోబియాకు లోనవుతున్నారని తెలుస్తున్నది. భారత సమాజంలో 'థర్డ్ జెండర్' భావన విస్తృతంగా వినియోగించుట జరుగుతుంది. 2017లో సుప్రీమ్ కోర్టు యల్‌జిబిటి వర్గాన్ని గుర్తించడం, 2018లో 'గే సెక్స్'ను చట్టబద్దం చేయడం, స్వతంత్ర భావనలను వ్యక్తం చేయడానికి అనుమతిని ఇచ్చింది. భారత యల్‌జిబిటి వర్గం మానసిక, భౌతిక, భావోద్వేగ, ఆర్థిక వివక్షకు గురికావడమే కాకుండా కుటుంబ ఆదరణ, పోలీసుల రక్షణ కూడా కోల్పోవడం విచారకరం. కౌమార దశలోని యువతకు నిర్వహిస్తున్న 'సాథియా' విద్యా పథకంలో భాగంగా స్వలింగ సంపర్కం గూర్చి కూడా భోధించడం జరుగుతోంది.

యల్‌జిబిటి సమూహాలు హింస, నిరుద్యోగం, వివక్ష, కుటుంబం వెలివేయడం, పాఠశాలల్లో వేదింపులు, సమాజ చిన్న చూపు లాంటి అసంఖ్యాక సమస్యలతో హోమోఫోబియాకు గురికావడం అనాదిగా జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో యల్‌జిబిటి జనులు నిరక్షరాస్యత, పేదరికం, మానసిక శారీరక అనారోగ్యం, శ్రమ దోపిడి, హక్కుల తరిగి పోవడం, హింసాత్మక దాడులు పెరగడం లాంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. హోమోఫోబియా ఉచ్చులో చిక్కి మనిషిలా గుర్తించబడని దుస్థితిలో దుర్భర బతుకులు ఈడ్చుతున్న యల్‌జిబిటి వర్గాల ప్రజలను చులకనగా చూడకుండా సాటి మనుషులుగా ఆదరిస్తూ మానవత్వాన్ని ప్రదర్శిద్దాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి, 99497 00037

# సీఏఏ కింద తొలిసారి 14 మందికి భారత పౌరసత్వ సర్టిఫికెట్లు

న్యూఢిల్లీ, మే 16 :(ఎక్స్ ప్రెస్ న్యూస్);: పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) కింద తొలిసారి 14 మందికి భారత పౌరసత్వ సర్టిఫికెట్లు అందజేశారు. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్‌లో వేధింపులకు గురైన ముస్లిమేతర వలసదారులు భారతీయులగా గుర్తింపు పొందారు. బుధవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర హోం కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా 14 మంది దరఖాస్తుదారులకు పౌరసత్వ ధృవీకరణ పత్రాలు అందజేశారు. బుధవారం సీసీఏ కింద ఢిల్లీలోని 300 మందికి భారత పౌరసత్వ సర్టిఫికెట్లు అందజేసినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. కాగా, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్‌లో వేధింపులకు గురై భారత్‌కు వలస వచ్చిన ముస్లిమేతర ప్రజలకు భారత పౌరసత్వాన్ని మంజూరు చేసే ప్రక్రియను 2019లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టింది. దీని కోసం పౌరసత్వ చట్టాన్ని సవరించింది. 2014 డిసెంబర్ 31కు ముందు భారతదేశానికి వచ్చిన ముస్లిమేతర వలసదారులైన హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్సీలు, క్రైస్తవులు దీనికి అర్హులని కేంద్రం పేర్కొంది. అలాగే అర్హత వ్యవధిని 11 నుంచి 5 సంవత్సరాలకు తగ్గించింది. మరోవైపు ఈ చట్టానికి రాష్ట్రపతి ఆమోదం లభించినప్పటికీ భారత పౌరసత్వం మంజూరు నియమాలు రూపొందించడంతో జాప్యం జరిగింది. దీంతో ఈ చట్టాన్ని అమలు చేయడం నాలుగేళ్లు ఆలస్యమైంది. ఈ ఏడాది మార్చి 11న సీఏఏ కింద భారత పౌరసత్వం మంజూరుకు సంబంధించిన నియమ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. అయితే సీఏఏతో పాటు ఈ చట్టం కింద ఒక మతం ప్రజలపై వివక్ష చూపడాన్ని ప్రతిపక్షం తీవ్రంగా విమర్శించింది.

# అంతరించిపోతున్న కళలను కాపాడాలి..


## – గ్రామీణ జానపద కళాకారులను ప్రోత్సహించాలి
## –బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్



జడ్చర్ల వేం 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);అంతరించిపోతున్న కళలను కాపాడాలని, గ్రామీణ జానపద కళాకారులను ప్రోత్సహించాలని, బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు. జడ్చర్లమండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో శ్రీకృష్ణ కళామండలి సభ్యుల సమావేశంలోబీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతుశ్రీకృష్ణ కళామండలి ఆధ్వర్యంలో చిరుతల శ్రీ మార్కండేయ విలాసం వీధి నాటకాన్ని గురువారం నాడు బూరుగుపల్లిగ్రామంలోప్రదర్శిస్తున్నట్లు బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి యాదవ్ తెలిపారు. అంతరించిపోతున్న కళలను కాపాడాలన్న ఉద్దేశంతోనే శ్రీకృష్ణ కళామండలి గ్రామీణ జానపద కళాకారులను ప్రోత్సహిస్తు భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను చేరువ చేయిస్తున్నామని తెలిపారు,, మండల పరిసర గ్రామాలలోని, కళాకారులు, ప్రజలు, అధిక సంఖ్యలో హాజరై మార్కండేయ విలాసం వీధి నాటకాన్ని తిలకించివిజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రాచీన కళలకు జీవం పోస్తున్న కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో పంతులుగోరంట్ల మల్లేష్, మాజీ ఇంచార్జి సర్పంచ్ కృష్ణ కుమార్,గౌడుగు శంకరయ్య,మేడిపూరి పెద్ద నర్సిములు, గోరంట్ల, రాంకొండ,చెన్న కేశవులు రామస్వామి, సత్యయ్య,జంగయ్య దుర్మయ్యశ్రీశైలం,,తదితరులు పాల్గొన్నారు

# సచిన్ టెండూల్కర్‌కు భద్రత దళంలోని స్టేట్ రిజర్వ్ పోలీస్ ఆత్మహత్య

జల్గావ్ మే 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్‌కు భద్రత కల్పిస్తున్న దళంలోని స్టేట్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జవాన్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జామ్నేర్ పట్టణంలోని తన స్వంత ఇంట్లో అతను కాల్చుకున్నట్లు తెలుస్తోంది. బలవన్మరణానికి పాల్పడిన ఆ పోలీసును ప్రకాశ్ కాప్డేగా గుర్తించారు. తన పూర్వీకుల గ్రామానికి వెళ్లేందుకు అతను కొన్ని రోజుల నుంచి లీవ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. సర్వీస్ గన్‌తోనే తన మెడలో కాల్చుకున్నాడు. అతని వెంట వయసు మళ్లిన పేరెంట్స్ ఉన్నారు. భార్య, ఇద్దరు పిల్లలు, ఓ సోదరుడు కూడా ఉన్నారు. బుధవారం రాత్రి 1.30 నిమిషాలకు అతను ఆత్మహత్య చేసుకున్నట్లు జామ్నేర్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ షిండే తెలిపారు. సూసైడ్ వెనుక ఉన్నకారణాలను కనుగునేందుకు పోలీసులు విచారణ చేపడుతున్నారు. వ్యక్తిగత కారణాల వల్ల ఆ జవాన్ బలవన్మరణానికి పాల్పడినట్లు ప్రాథమిక విచారణ ద్వారా గుర్తించారు. కాప్డే మృతదేహానికి అటాప్సీ చేస్తున్నారు. వీవీఐపీకి సెక్యూరిటీ కల్పిస్తున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం వల్ల ఎస్ఆర్పీఎఫ్ వ్యక్తిగతంగా ఈ కేసును దర్యాప్తు చేయనున్నది.




# పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాల సందర్భంగా టీటీడీ పలు సేవలను రద్దు

తిరుమల మే 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: తిరుమల లోని పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాల సందర్భంగా టీటీడీ పలు సేవలను రద్దు చేసింది. మే 17 నుంచి 19వ తేదీ వరకు తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో పరిణయోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని అర్చకులు వెల్లడించారు. మూడురోజుల పాటు జరుగనున్న ఈ వేడుకల తొలిరోజు మలయప్ప స్వామివారు గజవాహనం రెండవ రోజు అశ్వవాహనం చివరిరోజు గరుడవాహనంపై వేంచేపు చేస్తారని వివరించారు. మరోపక్క ఉభయనాంచారులు ప్రత్యేక పల్లకీలలో పరిణయోత్సవ మండపానికి తీసుకువచ్చిన అనంతరం కల్యాణమహోత్సవం కన్నుల పండువగా జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగామూడు రోజుల పాటు ఆర్జిత బ్రహ్మోత్సవం సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

### తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు 19 కంపార్టుమెంట్లలో వేచియున్నారు . టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని అధికారులు వివరించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండి ఆదాయం రూ. 3.08 కోట్లు వచ్చిందని తెలిపారు.

# మ్యుటేషన్లతో భారత్‌లో కొత్త కోవిడ్ వేరియంట్లు

న్యూఢిల్లీ మే 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: భారత్‌లో కొత్త కోవిడ్ వేరియంట్లు ప్రబలుతున్నాయి. మ్యుటేషన్లతో ఆ వేరియంట్లు వ్యాపిస్తున్నాయి. వాటిని సంయుక్తంగా ఫ్లిర్ట్ అని పిలుస్తున్నారు. ఓ మీడియా కథనం ప్రకారం ఇటీవల అమెరికా కోవిడ్ కేసుల సంఖ్య పెరగడానికి ఆ ఫ్లిర్ట్ వేరియంట్లే కారణమని తెలుస్తోంది. కొత్త వేరియంట్లలో కేపీ.2, కేపీ1.1, ఎఫ్ఎల్ఐఆర్‌టీ ఉన్నాయి. మ్యుటేషన్ల నుంచి వచ్చిన పదాలతో ఈ వేరియంట్లకు నామకరణం చేశారు. జేఎన్.1 వేరియంట్ నుంచి ఈ కొత్త వేరియంట్ల మ్యుటేషన్ అయినట్లు తెలుస్తోంది. కేపీ.2 వేరియంట్ ఏంటో తెలుసుకుందాం. ఇది ఒమిక్రాన్ జేఎన్.1 వేరియంట్ నుంచే పుట్టింది. ఇక జేఎన్.1 కేసుల సంఖ్యను ఈ కొత్త వైరస్ దాటేస్తున్నది. అమెరికా, కెనడా దేశాల్లో కేపీ.2 వేరియంట్ కేసుల సంఖ్య పెరుగుతున్నది. ఫ్లిర్ట్ కేసులు కూడా అమెరికాలో శరవేగంగా వ్యాపిస్తున్నాయి. వీటినే ఇండియాలో కూడా డిటెక్ట్ చేశారు. మహారాష్ట్రలోనే కేపీ.2కు చెందిన 91 కొత్త కేసులను గుర్తించారు. కర్నాటకలో కూడా ఈ కేసుల వల్ల ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్ నెలలో ఈ వేరియంట్ చాలా డామినెంట్‌గా ఉన్నది. జనవరిలో తొలిసారి ఈ కేసుకు చెందిన ఆనవాళ్లు గుర్తించారు. థానే, సోలాపూర్, పూణె, అమరావతి, నాసిక్, అహ్మద్‌నగర్, ఔరంగబాద్, లాతూర్, సంఘ్‌లియోన్ పట్టణాల్లో ఈ కేసులను పసికట్టారు. ఎస్ ప్రోటీన్‌లో మూడు సబ్‌స్టిట్యూషన్స్ ఉండడం వల్ల.. కేపీ.2 వేరియంట్.. జేఎన్.1 నుంచి వచ్చినట్లు నిర్ధారణ అవుతున్నది. కోవిడ్ కేసుల్లో కేపీ.1 వల్ల 28 శాతం కేసులు నమోదు అవుతున్నట్లు తెలుస్తోంది. ఇక కేపీ.1.1 వేరియంట్ వల్ల కేవలం 7.1 శాతం కేసులు మాత్రమే నమోదు అవుతున్నాయి. ఇమ్యూనిటీ నుంచి తప్పించుకోవడంలో జేఎన్.1తో పోలిస్తే కేపీ.2 ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. దాని వల్లే ఈ వేరియంట్‌తో ఎక్కువ ఇన్ఫెక్షన్ జరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. కోవిడ్ వ్యాక్సిన్ తీసుకున్న వాళ్లకు కూడా కేపీ.2 వేరియంట్ సోకే ప్రమాదం ఉందని కొలంబియా యూనివర్సిటీ వైరాలజిస్ట్ డాక్టర్ డేవిడ్ హో తెలిపారు. ఫ్లిర్ట్ వేరియంట్ వల్ల.. గొంతు నొప్పి, దగ్గు, జ్వరం, ముక్కు కారడం, తల-ఒళ్లునొప్పులు, ఛాతి పట్టేయడం, శ్వాససరిగా తీసుకోలేకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.

# ఐదు నెలల్లోనే విద్యుత్ వ్యవస్థను కుప్ప కూల్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

## -మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్ మే 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); కరెంట్ కోతల విషయంలో సీఎం రేవంత్ తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతి పక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద అభాండాలు మోపడాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. విద్యుత్ రంగ వైఫల్యాలకు నేనే బాధ్యుడిని అన్నట్టుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన వైఖరి ఆడరాక పాత గజ్జెలు అనే సామెతను గుర్తు చేస్తుందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసేందుకు.. విద్యుత్ ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించిందని.. రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపిందని గుర్తు చేశారు. కేవలం ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను కుప్ప కూల్చిందని.. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు సరిపోయే విద్యుత్ సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. తమ చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు, ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై రేవంత్ రెడ్డి నిరాధార ఆరోపణ చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన విద్యుత్ ఉద్యోగులను చీటికి మాటికి నిందించడం, చర్యలు తీసుకోవడం వారి ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీయడమేనన్నారు. విద్యుత్ ఉద్యోగులపై నెపం నెట్టడమే తప్ప కరెంటు కోతలను ఎలా సరిదిద్దాలనే చిత్తశుద్ధి సీఎంకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. సీఎం ఇలాంటి చిల్లరమల్లర చేష్టలు మాని కేసీఆర్ హయాంలో రెప్ప పాటు కూడా పోని విధంగా 24 గంటల విద్యుత్‌ని ఇచ్చినట్టుగా అన్ని రంగాలకు సరఫరా చేస్తే మంచిదన్నారు. తన లాగే అందరూ కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతారని సీఎం భ్రమల్లో ఉన్నట్టున్నారని.. వాటిని వీడి పాలన పై దృష్టి పెడితే మంచిదంటూ చురకలంటించారు.

# మళ్లీ అధికారం మాదే- జగన్ ధీమా



అమరావతి, మే 16 :రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి వస్తున్నామని వైసీపీ అధినేత, సీఎం జగన్ అన్నారు. ఐప్యాక్ కార్యాలయానికి వచ్చిన జగన్ అక్కడి ప్రతినిధులతో మాట్లాడారు. ఐప్యాక్ టీం ప్రతినిధులతో జగన్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా జగన్ మాట్లాడుతూ? గత ఎన్నికల్లోనూ ఎవరూ 151 సీట్లు వస్తాయని నమ్మలేదన్నారు. ఈసారి కూడా అంతకంటే ఎక్కువ స్థానాలు వస్తాయని చెప్పారు.

మరోసారి చరిత్ర సృష్టించబోతున్నామన్నారు. 2019లో 151 సీట్లు, 22 ఎంపీ సీట్లు గెలిచాం.. ఈసారి గతంలో కంటే ఎక్కువ సీట్లే గెలుస్తామన్నారు. ఏపీలో వైఎస్సార్సీపీ ప్రభంజనం సృష్టించబోతోందన్నారు. జూన్ 4వ తేదీన రాబోయే ఏపీ ఫలితాలు చూసి దేశం షాక్ అవుతుందన్నారు. ఫలితాల తర్వాత దేశం మొత్తం మనవైపే చూస్తుందన్నారు. ప్రశాంత్ కిషోర్ ఆలోచించలేనన్ని సీట్లు వస్తాయన్నారు. వచ్చే ప్రభుత్వంలో ప్రజలకు ఇంకా ఎక్కువ మేలు చేద్దామన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రయాణం ఇలాగే కొనసాగుతుందని జగన్ అన్నారు. గురువారం మధ్యాహ్నం బెంజిసర్కిల్లో ఉన్న ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ (ఎ-ఖజీఇ) కార్యాలయానికి వెళ్లిన సీఎం జగన్.. సుమారు అరగంటపాటు అక్కడి ప్రతినిధులతో మాట్లాడారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ కోసం పొలిటికల్ కన్సల్టెన్సీగా ఐప్యాక్ పని చేసిన సంగతి తెలిసిందే.

# పగటి కలలు కంటున్న బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి

## – టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి

హైదరాబాద్ మే 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి పగటి కలలు కంటున్నారని,తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి స్థానం లేదని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి విమర్శించారు.బీజేపీ, బిఆర్ఎస్ లు కుమ్మక్కు అయ్యి లోపాయి కారి ఒప్పందాలతో చీకటి రాజకీయాలు చేసినా కూడా ప్రజలు కాంగ్రెస్ వైపే సంపూర్ణంగా మద్దతు పలికారన్నారు. రాబోయే ఫలితాలలో తెలంగాణ లో కాంగ్రెస్ 14 స్థానాలను కైవసం చేసుకుంటుందన్న ధీమా వ్యక్తం చేసారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవ్వడం ఖాయమన్నారు. కిషన్ రెడ్డి అభినవ గోబెల్స్ గా మారిపోయారని,అబద్దాలు ఆడడంలో గిన్నిస్ బుక్ లోకి ఎక్కుతారన్నారు. బీజేపీ మాటలను ప్రజలు నమ్మలేదు.. ఖచ్చితంగా కాంగ్రెస్ విజయం ఖాయం..

# అనంతపురం జిల్లాలో దారుణం.. వైసీపీకి ఓటు వేసిందన్న కోపంతో కన్న తల్లి హత్య

అమరావతి మే 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ) : అనంతపురం జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. వైసీపీకి ఓటు వేసిందన్న కోపంతో ఓ ప్రబుద్ధుడు కన్న తల్లిని హత్య చేసిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ విషాదకర సంఘటన అనంతపురం జిల్లా కంబదూరు మండలం ఎగువపల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..ఎగువపల్లి గ్రామానికి చెందిన వడ్డే సుంకమ్మకు(45) కుమారుడు వడ్డే వెంకటేశులు ఉన్నాడు. అతడు తెలుగుదేశంలో పార్టీలో పని చేస్తున్నట్లు సమాచారం.కాగా, సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేశానని మాటల సందర్భంలో సుంకమ్మ కొడుకుకు తెలిపింది. దీంతో కోపంతో ఊగిపోయిన వెంకటేశులు మద్యం సేవించి ఇంటికి వచ్చి తల్లితో గొడవకి దిగాడు. మాటమాట పెరిగి క్షణికావేశంలో కన్నతల్లి తలపై ఇనుప సుత్తితో బాది హత్య పరారయ్యాడు. సమాచారం అందుకున్న కంబ దూరు పోలీసులు హత్య జరిగిన ప్రాంతానికి చేరుకొని కేసు నమోదు చేసుకున్నారు. పరారీలో ఉన్న వడ్డే వెంకటేశులు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు

# సెంట్రీ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ తుపాకీ కాల్చుకుని ఆత్మహత్య

శ్రీశైలం మే 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఎపిలోని కర్నూల్ జిల్లా శ్రీశైలం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విషాద ఘటన చోటుచేసుకుంది. సెంట్రీ డ్యూటీలో ఉన్న శంకర్ రెడ్డి అనే కానిస్టేబుల్ అర్ధరాత్రి తుపాకీ కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నారు. నందికొట్కూరు మండలం దామగట్లకు చెందిన శంకర్ రెడ్డి.. ఇటీవలే నంద్యాల జిల్లాకు బదిలీ చేయించుకున్నారు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి పీఎస్ విశ్రాంతి గదిలోనే శంకర్ రెడ్డి గన్ తో కాల్చుకుని మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసు అధికారులు.. ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కానిస్టేబుల్ ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియలేదని పోలీసులు తెలిపారు.

# డాక్టర్ కమలా బేణివాల్‌గారి కన్నుమూత పట్ల సంతాపాన్ని తెలిపిన ఉప రాష్ట్రపతి

న్యూఢిల్లీ, మే 16 :త్రిపుర, గుజరాత్ మరియు మిజోరమ్ ల పూర్వ గవర్నరు, ఇంకా రాజస్థాన్ యొక్క పూర్వ ఉప ముఖ్యమంత్రి అయినటువంటి డాక్టర్ కమలా బేణివాల్ గారి కన్నుమూత పట్ల ఉప రాష్ట్రపతి శ్రీ జగ్ దీప్ ధన్ ఖడ్ సంతాపాన్ని తెలియజేశారు.

ఉప రాష్ట్రపతి సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' లో నమోదు చేసిన ఒక సందేశం లో డాక్టర్ కమలా బేణివాల్ గారు ఒక కుశల పరిపాలకురాలు మరియు మహిళ ల సశక్తీకరణ ను దృఢ సమర్థకురాలు గా నిలచారు అని స్మరించుకొన్నారు. "ఆమె స్వభావం లో ఇమిడివున్న నిరాడంబరత్వం మరియు దృఢత్వం లు ఆమె కు అనేక మంది ప్రశంసకుల ను సంపాదించి పెట్టాయి." అని ఉప రాష్ట్రపతి అన్నారు.

డాక్టర్ కమలా బేణివాల్ గారి తో గత అయిదు దశాబ్దాల కు పైగా తనకు ఉన్నటువంటి మిత్రత్వాన్ని ఉప రాష్ట్రపతి గుర్తు కు తెచ్చుకొంటూ, ఆవె నిష్క్రమించడం తనకు వ్యక్తిగతంగా లోటు అన్నారు. డాక్టర్ కమలా బేణివాల్ గారి కుటుంబానికి, స్నేహితుల కు మరియు ప్రశంసకుల కు ఉప రాష్ట్రపతి తన హృదయ పూర్వక సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం

–రాష్ట్రంలో పంట విస్తీర్ణం, దిగుబడి గణనీయంగా తగ్గింది
–ఉద్యానవనాలు, పశుసంపద, పాడిపరిశ్రమ, కోళ్లపరిశ్రమ అదోగతి పాలైంది
–రైతు రుణమాఫీ ఏ విధంగా చేయగలుగుతారనే విషయాన్ని స్పష్టం చేయాలి
–బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ డిమాండ్

హైదరాబ్నాద్ మే 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు సంబంధించిన అనేక విషయాల్లో పూర్తిగా నిర్లక్ష్యం




వహిస్తున్నారు. రైతుల కడగండ్లను పట్టించుకునే స్థితిలో లేరు. ఎన్నికల కంటే ముందు రైతులను తన మాటలతో మభ్యపెట్టి, విజయం సాధించి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడని సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా. ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శిం చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలోఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సమస్యలను పూర్తిగా గాలికొదిలేసింది. రాష్ట్రంలో పంట విస్తీర్ణం, దిగుబడి గణనీయంగా తగ్గింది. వ్యవసాయానికి కరెంటు కోతలు పెరిగాయి. కాల్వలకు నీళ్లు అందని పరిస్థితి నెలకొంది. అనావృష్టి తో, అకాల వర్షాలతో పంటనష్టం జరిగితే ప్రభుత్వం మొక్కుబడిగా పరిహారం చెల్లిస్తామని ప్రకటించి.. రెండుసార్లు రైతులను మోసం చేసింది. వరి కోతలు కోసి ధాన్యం కుప్పలుగా పేరుకుపోతే.. కొనుగోలు చేయకుండా ఇబ్బంది పెడుతోందని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై విరుచుకుపడ్డారు. మరోవైపు ధాన్యం కొనుగోలు చేస్తుందని రైతులు ఎదురుచూస్తుంటే.. ఇంకా రాష్ట్రంలోని చాలా మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనేలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు వరి ధాన్యానికి మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ వచ్చి కొనుగోలు చేస్తామని గొప్పలు చెప్పారు. ఆ హామీ అమలుకు నోచుకోలేదు. లక్ష రూపాయల మేరకు రైతు రుణమాఫీ చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లు తాత్సారం చేసింది. ఇప్పటికీ ఆ రుణమాఫీ కాక అనేక మంది రైతుల పాసుపుస్తకాలు తనఖాపై బ్యాంకుల్లో ఉన్నాయి. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఓట్లు దండుకునేందుకు హామీల మీద హామీలు ఇచ్చింది. రూ. 2 లక్షలు మాఫీ చేస్తామని గొప్పలు చెప్పారు. మాఫీ చేయనేలేదు. రైతుబంధు విషయంలోనూ జాప్యం చేస్తూనే ఉన్నారు.రైతు కార్పొరేషన్ అంటూ మళ్లీ కొత్తగా మాటలు చెబుతున్నారు. ఒకవైపు ఎఫ్ఆర్ బీఎం పరిమితి దాటింది. ఇప్పుడు కార్పొరేషన్ కు రుణం దక్కాలంటే బడ్జెటేతర రుణం కావాలి. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫీ ఏ విధంగా చేయగలుగుతారనే విషయాన్ని స్పష్టం చేయకుండా.. తాత్సారం చేస్తూ రైతులను శాశ్వతంగా రుణగ్రస్తులుగా చేస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం రైతు సహకార రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. మరోవైపు సబ్సిడీ విత్తనాలు, డ్రిప్, స్ప్రింకర్లు ఇవ్వకుండా గాలికొదిలేసింది. పంటనష్టపరిహారం ఇవ్వకుండా రైతులను తిప్పల పెడుతోంది ఫసల్ బీమాను అమలు చేస్తామని చెప్పినప్పటికీ.. ప్రభుత్వపరంగా పంట విస్తీర్ణానికి రాష్ట్ర వాటా కట్టడానికి ముందుకు రాలేదు. కేవలం పేరుకు మాత్రమే ఫసల్ బీమాను అమలు చేస్తామని చెప్పిందని,మరోవైపు ఉద్యానవనాలు, పశుసంపద, పాడిపరిశ్రమ, కోళ్లపరిశ్రమ అదోగతి పాలైంది. రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభం వైపు నెట్టబడుతుతోంది. రాష్ట్రంలో దివాళా తీసిన ఖజానాతో ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతుంటే కొత్త కార్పొరేషన్ ఏర్పాటు అంటూ మాటలు చెబుతున్నారు. రైతులకు జరుగుతున్న అన్యాయంపై, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం త్వరితగతిన సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. రైతు సంఘాల ప్రతినిధులు, మేధావులతో సమావేశం ఏర్పాటు చేసి రైతుల సమస్యలపై చర్చించి, పరిష్కరించాలని డిమాండ్ చేసారు.

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉచిత విద్యుత్తును రోజురోజుకు నీరుగార్చుతోంది. ఉచిత విద్యుత్ ను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందింది. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకొని, అఖిలపక్ష సమావేశంతో పాటు రైతు సంఘాల ప్రతినిధులతో యుద్ధ ప్రాతిపదికన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, రైతు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారూ.పార్లమెంటు ఎన్నికలు ముగిశాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రస్తావించిన అంశాలను లోతుగా పరిశీలిస్తే రెండు పార్టీల మధ్య రాజకీయ బంధం, అనుబంధం, సంబంధం చాలా ప్రగాఢంగా ఉందనేది అర్థమైంది. అభ్యర్థుల ఎంపికలో కనపడింది.. ఎన్నికల ప్రచారంలో బలపడింది. ఓటింగ్ సరళిని చూస్తే అదే విషయం బయటపడింది. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బిజెపిని నిరోధించేందుకు ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డిని కాపాడారు. నేడు మళ్లీ బిజెపిని నిరోధించేందుకు, గెలుపును అడ్డుకునేందుకు ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ను కాపాడే ప్రయత్నం ప్రచారం వ్యవహారంలో, అభ్యర్థుల ఎంపికలో బట్టబయలైంది. వారు ఎన్నిరకాలుగా కుట్రలు పన్నినా, కపట నాటకాలు ఆడినా రాష్ట్రంలో బిజెపి గెలుపును ఆపలేరని హెచ్చరిస్తున్నాం. పార్లమెంటు ఎన్నికల ఫలితాలు ఖచ్చితంగా తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చబోతున్నాయని భావిస్తున్నట్లు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ తెలిపారు.

# టిడిపి మహానాడు వాయిదా..

అమరావతి, మే 16 :ప్రతి సంవత్సరం జరిగే టీడీపీ మహానాడు కార్యక్రమానికి ఈ ఏడాది బ్రేక్ పడింది. దానికి కారణం ఎలక్షన్ ఫలితాలు. అసలు అయితే ఈనెల 27, 28 తేదీల్లో టీడీపీ మహానాడు జరగాల్సి ఉంది. అయితే జూన్ 4న ఎన్నికల ఫలితాలు, అందుకు ఏర్పాట్లు, అనంతరం ప్రభుత్వం ఏర్పాటు హడావుడి ఉండటంతో వాయిదా వేయాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది. ఈ విషయాన్ని కొద్దిసేపటి క్రితం జరిగిన టెలికాన్ఫరెన్స్‌లో అధినేత చంద్రబాబు నాయుడు స్వయంగా వెల్లడించారు. అయితే మహానాడు మాదిరిగా అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్‌కు నివాళి, పార్టీ జెండాలు ఎగురవేయడం, రక్తదాన శిబిరాలు యధావిధిగా ఉంటాయని అధినేత చెప్పారు. తిరిగి ఎప్పుడు మహానాడు నిర్వహించాలి?.. తేదీలపై మరోసారి ప్రకటన చేద్దామని చంద్రబాబు పేర్కొన్నారు.

# కరెంట్ కోతలు ప్రభుత్వ వైఫల్యమే - మాజీ మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్, మే 16 :అందరూ తనలాగే కుట్రలు, కుతంత్రాలు పన్నుతారనే భ్రమల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, కానీ అలాంటి ఆలోచనలు మానుకొని ఆయన పాలనపై దృష్టి సారించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. విద్యుత్ కోతల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులపై, తనపై ముఖ్యమంత్రి రెడ్డి చేసిన ఆరోపణల మీద తీవ్రంగా స్పందించారు. విద్యుత్ ఉద్యోగులపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు.

గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కరెంట్ కోతల విషయంలో ముఖ్యమంత్రి తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద అభాండాలు వేయడం విడ్డూరమన్నారు. విద్యుత్ రంగ వైఫల్యాలపై సీఎం చేసిన వ్యాఖ్యలు ఆడరాక మద్దెల ఓడు అన్నట్టుగా ఉందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు.

ఇరవై నాలుగు గంటలూ నిరంతర విద్యుత్ అందించేందుకు? బీఆర్ఎస్ హయాంలోనే ప్రభుత్వ విద్యుత్ ఉద్యోగుల సహకారంతో పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించినట్లు తెలిపారు. రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపామని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 5 నెలల్లోనే ఆ వ్యవస్థను కుప్పకూల్చిందని ధ్వజమెత్తారు. వ్యవసాయ, పారిశ్రామిక, గృహ అవసరాలకు సరిపోయేలా విద్యుత్ సరఫరా చేశామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై నిరాధార ఆరోపణలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వానికి నెపాన్ని ఉద్యోగుల పైకి నెట్టాలనే ఆలోచన తప్ప? విద్యుత్ కోతల లేకుండా సరిదిద్దాలనే ఆలోచన లేదన్నారు. విద్యుత్ ఉద్యోగులను నిందించే చిల్లర చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. కాగా, విద్యుత్ కోతలకు కొందరు విద్యుత్ ఉద్యోగులే కారణమని, హరీశ్ రావు వారితో పవర్ కట్స్ చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారు.

# పౌరసత్వ (సవరణ) నిబంధనలు, 2024 నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత మొదటిసారి ఆమోదించిన పౌరసత్వ ధృవీకరణ పత్రాలు పంపిణీ

న్యూఢిల్లీ, మే 16 :పౌరసత్వ (సవరణ) నిబంధనలు, 2024 నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత మొదటిసారి పౌరసత్వ ధృవీకరణ పత్రాలు ఈ రోజు జారీ అయ్యాయి. కేంద్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ అజయ్ కుమార్ భల్లా ఈ రోజు న్యూఢిల్లీలో కొంతమంది దరఖాస్తుదారులకు పౌరసత్వ ధృవీకరణ పత్రాలను అందజేశారు. దరఖాస్తుదారులను అభినందించిన హోంశాఖ కార్యదర్శి పౌరసత్వ సవరణ చట్టం–2024 లో ముఖ్యాంశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పోస్టులు, డైరెక్టర్ (ఐబీ), రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం 2024 మార్చి 11న పౌరసత్వ (సవరణ) నిబంధనలు, 2024 ను ప్రకటించింది. దరఖాస్తు ఫారం విధానం, జిల్లా స్థాయి కమిటీ (డిఎల్‌సి) ద్వారా దరఖాస్తులను పరిశీలించే విధానం, పరిశీలన, మంజూరును విధానాలను ఈ నిబంధనలో పొందుపరిచారు. ఈ నిబంధనలను అనుసరించి మతం పేరిట హింస లేదా మతం పేరిట వేధింపులకు గురై 31.12.2014 వరకు పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి భారతదేశంలోకి ప్రవేశించిన హిందూ, సిక్కు, జైన, బౌద్ధ, పార్సీ, క్రైస్తవ వర్గాలకు చెందిన వ్యక్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించబడ్డాయి.

అధీకృత అధికారులుగా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్/పోస్ట్ సూపరింటెండెంట్‌ల అధ్యక్షతన ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీలు పత్రాలను పరిశీలించి గుర్తించిన దరఖాస్తుదారులతో విధేయత ప్రమాణం చేయించారు. నిబంధనల ప్రకారం ప్రాసెస్ చేసిన తర్వాత జిల్లా స్థాయి కమిటీలు దరఖాస్తులను డైరెక్టర్ (సెన్సస్ ఆపరేషన్) నేతృత్వంలో ఏర్పాటైన రాష్ట్ర స్థాయి సాధికార కమిటీకి దరఖాస్తులను పంపాయి. అప్లికేషన్ ప్రాసెసింగ్ పూర్తిగా ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా జరిగింది.

డైరెక్టర్ (సెన్సస్ ఆపరేషన్), ఢిల్లీ నేతృత్వంలో ఏర్పాటైన సాధికార కమిటీ తగిన పరిశీలన తర్వాత 14 మంది దరఖాస్తుదారులకు పౌరసత్వం మంజూరు చేయాలని నిర్ణయించింది. సాధికార కమిటీ సిఫార్సు మేరకు డైరెక్టర్ (సెన్సస్ ఆపరేషన్) ఈ దరఖాస్తుదారులకు సర్టిఫికేట్‌లను మంజూరు చేశారు.

# టీఎస్ పీఈసెట్ దరఖాస్తుల గడువు పొడిగింపు

హైదరాబాద్, మే 16 : టీఎస్ పీఈసెట్ 2024 దరఖాస్తుల గడువు పొడిగించినట్లు కన్వీనర్ రాజేశ్ కుమార్ ప్రకటించారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా మే 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. బీపీఎడ్, డీపీఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రతి ఏడాది టీఎస్ పీఈసెట్ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

డీపీఎడ్‌లో ప్రవేశాల కోసం ఇంటర్ పూర్తయిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. బీపీఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం డిగ్రీ పూర్తయిన విద్యార్థులతో పాటు ఫైనల్ సెమిస్టర్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. జూన్ 10 నుంచి 13వ తేదీ మధ్యలో టీఎస్ పీఈసెట్ రాతపరీక్షలను నిర్వహించనున్నారు.

# ఆన్‌లైన్ నకిలీ సమీక్షల నుండి వినియోగదారుల రక్షణపై వాటాదారుల సంప్రదింపులను నిర్వహించిన వినియోగదారుల వ్యవహారాల విభాగం

న్యూఢిల్లీ, మే 16 :ఆన్‌లైన్ నకిలీ సమీక్షల నుండి వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడంపై వినియోగదారుల వ్యవహారాల శాఖ ఈరోజు ఇక్కడ వాటాదారులతో సంప్రదింపులను నిర్వహించింది. వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీమతి నిధి ఖరే ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఎన్‌సిహెచ్‌లో నమోదైన ఇ-కామర్స్‌కు సంబంధించిన వినియోగదారుల ఫిర్యాదుల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2018లో 95,270 (మొత్తం ఫిర్యాదుల్లో 22 శాతం), 2023లో ఫిర్యాదుల సంఖ్య 4,44,034కి పెరిగింది (మొత్తం ఫిర్యాదుల్లో 43శాతం).

వినియోగదారులు ఉత్పత్తులను భౌతికంగా తనిఖీ చేయలేని చోట ఇ-కామర్స్ వర్చువల్ షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది కాబట్టి, వారు ఇప్పటికే వస్తువులు లేదా సేవలను కొనుగోలు చేసిన వినియోగదారుల నుండి అంతర్దృష్టులు, అనుభవాలను సేకరించడానికి ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో లభించే సమీక్షలపై గణనీయంగా ఆధారపడతారు. ఆన్‌లైన్ సమీక్షలు సంభావ్య కస్టమర్‌లకు సామాజిక రుజువును అందిస్తాయి. ఉత్పత్తిని కొనుగోలు చేయడం లేదా సేవను పొందడంలో వారికి విశ్వాసాన్ని ఇస్తాయి.

ఆన్‌లైన్‌లో నకిలీ సమీక్షలు ఉండటం వల్ల షాపింగ్ ప్లాట్‌ఫామ్‌ల విశ్వసనీయత దెబ్బతింటుంది. వినియోగదారులు తప్పుడు కొనుగోలు నిర్ణయాలు తీసుకునేలా చేయవచ్చు. నవంబర్, 2022లో, డిపార్ట్‌మెంట్ ఇండియన్ స్టాండర్డ్ (ఐఎస్) 19000:2022 'ఆన్‌లైన్ వినియోగదారు సమీక్షలు - సూత్రాలు, అవసరాలు వాటి సేకరణ, నియంత్రణ, ప్రచురణలను ప్రారంభించింది.

సమీక్ష రచయిత, సమీక్ష నిర్వాహకులకు ప్రమాణం నిర్దిష్ట బాధ్యతలను నిర్దేశిస్తుంది. ప్రమాణం ప్రకారం, సంస్థలు నిర్దిష్ట నిర్దేశిత మోడ్‌ల ద్వారా సమీక్ష రచయితను గుర్తించాలి. వ్రాతపూర్వక అభ్యాస నియమావళిని అభివృద్ధి చేయాలి, ఈ పత్రం మార్గదర్శక సూత్రాలు ఎలా నెరవేరుతాయో తెలియజేస్తుంది. డ్రాఫ్ట్ క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ (క్యూసిఓ) కింద అందించబడిన ముఖ్యమైన అవసరాలు, ఆన్‌లైన్ వినియోగదారు సమీక్షలను సేకరించడం, నియంత్రించడం, ప్రచురించడం వంటి ప్రక్రియలు నిజమైన సమీక్షలు ప్రచురణను నిర్ధారిస్తాయి.

# నేశనల్ హైవే కాంట్రాక్టుల లో ఇన్ శువరన్స్ శ్యూర్టి బాండ్‌ల అమలు అంశంపై కార్యశాలను నిర్వహించిన ఎన్‌హెచ్‌ఎఐ

న్యూఢిల్లీ, మే 16 :నేశనల్ హైవేస్ ఆథారిటి ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఎఐ) తన కాంట్రాక్టు ల కోసం ఇన్ శువరన్స్ శ్యూర్టి బాండ్స్ (ఐఎస్‌బి) ని అమలుపరచే అంశం పై ఒక వర్క్ శాపు ను న్యూ ఢిల్లీ లో నిర్వహించింది. ఐఎస్‌బి ల అమలు లో నమోదు అయిన పురోగతి ని సమీక్షించడం తో పాటు ఆ బాండ్ లను విస్తృతం గా స్వీకరించడం కోసం స్టేక్ హోల్డర్స్ లో భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఈ కార్యశాల యొక్క ధ్యేయాలు గా ఉన్నాయి. ఈ వర్క్ శాప్ ను ఉద్దేశించి శ్రీ రాజేంద్ర కుమార్, మెంబర్ (ఫైనాన్స్), ఎన్‌హెచ్‌ఎఐ; శ్రీ ఎ.కె. సింహ్, సిజిఎమ్ (ఫైనాన్స్), ఎన్‌హెచ్‌ఎఐ; శ్రీ ఎన్.బి. సాఠే, సలహాదారు, ఎన్‌హెచ్‌ఎఐ మరియు శ్రీమతి మందాకినీ బలోధీ, డైరెక్టర్, ఆర్థిక సేవల విభాగం లు ప్రసంగించారు. వర్క్ శాపు లో కేంద్ర ప్రభుత్వం లోని వివిధ మంత్రిత్వ శాఖ లు మరియు విభాగాల, బీమా వ్యాపార సంస్థ ల, హైవే ఆపరేటర్స్ అసోసియేశన్ ఆఫ్ ఇండియా (హెచ్‌ఒఎఐ) మరియు నేశనల్ హైవేస్ బిల్డర్స్ ఫెడరేశన్ (ఎన్‌హెచ్‌బిఎఫ్) ల ప్రతినిధులు పాలుపంచుకొన్నారు.

భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రభుత్వం లో అన్ని కొనుగోళ్ళ కు ఇన్ శ్యువరన్స్ సెక్యూరిటీ బాండ్స్ ను బ్యాంకు గ్యారంటీల తో సరిసమానమైనవి గా చేసి వేసింది. బిడ్ సిక్యోరిటి మరియు /లేదా పర్ఫార్మెన్స్ సిక్యూరిటి జమ చేయడం కోసం ఒక అదనపు పద్ధతి గా ఇన్ శ్యువరన్స్ శ్యూర్ టి బాండ్ లను ఉపయోగించుకోవలసింది గా బీమా కంపెనీల ను మరియు గుత్తేదారుల ను ఎన్‌హెచ్ఎఐ కోరుతున్నది. ఎన్‌హెచ్ఎఐ కి ఇంత వరకు 164 ఇన్ శ్యువరన్స్ శ్యూర్ టి బాండ్స్ (ఐఎస్‌బి) అందాయి. వాటిలో పర్ఫార్మెన్స్ సిక్యూరిటి కోసం 20 బాండ్ లు మరియు బిడ్ సెక్యూరిటీస్ గా 144 బాండ్ లు ఉన్నాయి.

ఈ కార్యశాల లో ఇచ్చిన సమాచారాన్ని పట్టి చూస్తే, వేరు వేరు బీమా వ్యాపార సంస్థ లు ఇప్పటి వరకు సుమారు గా 3,000 కోట్ల రూపాయల విలువైనటువంటి దాదాపు 700 ఇన్ శ్యువరన్స్ శ్యూర్ టి బాండ్స్ ను జారీ చేశాయని తేలింది. ఐఎస్‌బిస్ కు ఉన్న సామర్థ్యాన్ని గుర్తించిన పేనలిస్టులు ఎన్‌హెచ్‌ఎఐ కాంట్రాక్టుల ప్రదానం లో ఈ యొక్క ఆర్థిక సాధనాన్ని విస్తృతం గా ఆమోదించాలి అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. విభిన్నమైన సవాళ్ళ ను గురించి వర్క్ శాపు లో చర్చించడమైంది. ఈ సాధనాన్ని త్వరిత గతి న స్వీకరించడం కోసం చేపట్ట తగినటువంటి చర్యల ను గురించి కూడా చర్చోపచర్చలు జరిగాయి.

ఇన్ శ్యువరన్స్ శ్యూర్ టి బాండ్స్ ఒక ఆర్థిక సాధనం, దీనిలో బీమా వ్యాపార సంస్థ లు ఒక 'శ్యూర్టి' వలె పనిచేస్తూ ఆర్థిక పరమైనటువంటి పూచీకత్తు ను ప్రదానం చేస్తాయి. కాంట్రాక్టరు అంగీకారం కుదిరిన షరతుల కు అనుగుణం గా తన బాధ్యత ను పూర్తి చేస్తారు. ఈ తరహా సాధనాల ను విస్తృతం గా ఆమోదించడం వల్ల దేశం లో మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రక్రియ ను పటిష్టపరచడం లో అండ లభిస్తుంది.

# చెన్నూరులో బిఆర్ఎస్ నిరసన



ఆదిలాబాద్, మే 16 :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు ఎండగడుతూ మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గ కేంద్రంలో ఇవాళ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణం లోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహింకొత్త బస్టాండ్ ఎదురుగా బైఠాయించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల హామీలో బాగంగా రైతు పండించిన వరి ధాన్యం క్వింటాలకు 500 రూపాయలు బొనస్ చెల్లిస్తామని పేర్కొని ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే చెల్లిస్తూ రైతులను మోసం చేస్తోందని అన్నారు. బేషరతుగా ఇచ్చిన హామీ మేరకు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతు పక్షాన ఎంతటి పోరటానికైన బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు.




# విద్యార్థినిపై యాసిడ్ దాడి..

హైదరాబాద్, మే 16 :శంకర్ పల్లి మండలం దొంతాన్ పల్లి వద్ద గల ఈక్ఫాయి యూనివర్సిటీలో అనుమానాస్పదంగా లా ఫైనల్ ఇయర్ విద్యార్థినిపై వేడినీళ్ళు పడటంతో విద్యార్థిని తీవ్రంగా గాయపడింది. అయితే ఆమె గాయపడిన విధానాన్ని పలువురు అనుమానిస్తున్నారు. ఆమెపై పడింది వేడి నీళ్లు కాదు.. యాసిడ్ దాడి జరిగిందని అనుమానిస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ ఘటనకు సంబంధించి మోకిల పోలీసుల నుండి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అదుపులోకి వచ్చిన అల్లర్లు.. హౌజ్ అరెస్ట్‌లో టిటిపి, వైసిపి నేతలు

అమరావతి, మే 16 :రాజకీయ ఘర్షణలతో గత మూడు రోజులుగా అట్టుడుకుతున్న ఎపి లో పరిస్థితులు క్రమక్రమంగా అదుపులోకి వస్తున్నాయి..ఘర్షణలు జరిగిన ప్రాంతాలలో, సమస్యాత్మక ప్రదేశాలలోభారీగా పోలీసులు మోహరించారు.. పలు జిల్లాలోని పట్టణ,నగరాలలో 144 సెక్షన్ నివేదాజ్ఞలు కొనసాగిస్తున్నారు. అలాగే పల్నాడు, రాయచోటి ,తిరుపతి, తాడిపత్రి, జమ్మలమడుగు తదితర ప్రాంతాలలోని టిడిపి, వైసిపి ముఖ్య నేతలను గృహ నిర్బంధంలో ఉంచారు పోలీసులు..

హద్దు మీరితే కాల్పులు జరిపేందుకు కూడా వెనకాడబోమని పోలీసులు హెచ్చరికలు పంపారు.. అంతే కాకుండా ఈ ఘర్షణలపై ఇతర పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించిన డిజిపి హరీష కుమార్ గుప్తా హింసకు ఎవరూ పాల్పడిన కఠినంగా అణచివేయాలని ఆదేశాలు జారీ చేశారు.. సమస్యాత్మక ప్రాంతాలలో డిఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో శాంతి భద్రతలు పరిరక్షించాలని కోరారు.

పల్నాడు జిల్లా ఇప్పుడిప్పుడే తేరుకుంటోంది. పోలీసు ఉన్నతాధికారులు శాంతిభద్రతలను అదుపులోకి తెస్తున్నారు. ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ బిందు మాధవ్ మంగళవారం రాత్రి నుంచే మాచర్లలోనే మకాం వేయడంతో పాటు అదనపు బలగాలను మోహరింపజేసి.. పరిస్థితిని చక్కదిద్దుతున్నారు. శాంతిభద్రతలు ఒకింత అదుపులోకి రావడంతో పట్టణ ప్రాంతాల్లో ఇప్పుడిప్పుడే చిరు వ్యాపారాలు తెరుచుకుంటున్నాయి.

ఇక పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లిలో బాంబుల కలకలం రేగింది. వైకాపా నేతల ఇళ్లలో నాటు బాంబులు, పెట్రోల్ బాంబులను పోలీసులు గుర్తించారు. ఇటీవల జరిగిన ఎన్నికలు సంబంధించిన గొడవలపై విచారణకు పోలీసులు గ్రామానికి వెళ్లారు. వైసిపి, టిడిపి నేతలను అదుపులోకి తీసుకునే క్రమంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో వైకాపా నేతల ఇళ్లలో బాంబులను గుర్తించారు. వెంటనే వాటిని స్వాధీనం చేసుకుని నిర్వీర్యం చేశారు.. సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేశారు.

అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనేవరకూ 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. ప్రస్తుతం పల్నాడు జిల్లా ప్రధాన పట్టణాల్లో భారీగా పోలీసులు మోహరించారు. మాచర్ల పట్టణంలో పోలీసులు 1500 మంది బలగాలను మోహరింపజేసి.. 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. పట్టణంలోకి ప్రవేశించే మార్గాల్లో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. కొత్త వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గ్రామాల్లోనూ పోలీస్ పికెటింగ్ కొనసాగుతోంది.

కారంపూడి, గురజాల, పిడుగురాళ్ల, దాచేపల్లి పట్టణాల్లోనూ భారీగా పోలీసులు ఉన్నారు. నరసరావుపేట, మాచర్లలో జరిగిన అల్లర్ల ఘటనల్లో కేసులు నమోదు చేశామని ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. 144 సెక్షన్ అమలు చేశామని, ఎవరూ గుంపులుగా రోడ్లపై తిరగవద్దని హెచ్చరించారు. నాయకులు ఇష్టారాజ్యంగా బయట తిరుగుతూ.. తమ అనుచరులను రెచ్చగొట్టడం వల్లే అల్లర్లు చెలరేగుతున్నాయని గుర్తించిన పోలీసులు వారిని గృహనిర్బంధం చేశారు.

అన్నమయ్య జిల్లా రాయచోటిలో వైసీపీ నేతల ఇండ్లపై జరిగిన దాడులపై పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి ఘర్షణలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలలో భాగంగా టీడీపీ నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేస్తున్నారు. చిన్నమండెం మండలం పడమటికోన గ్రామం బోరెడ్డిగారిపల్లెలో రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. వైసీపీ నేత వండాడి వెంకటేశ్వర్లు ఇంటివద్ద పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. రాత్రి జరిగిన ఘటన నేపథ్యంలో టీడీపీ, వైసీపీ పార్టీ కార్యాలయాల వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించి ఉన్నాయి. ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. పోలీసుల వలయంలో రాయచోటి ఉంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకాకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. అవసరం అయితే 144 సెక్షన్ విధిస్తామని తెలిపారు.

## తిరుపతి ఘటనలో 13 అరెస్ట్

తిరుపతిలో చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులవర్తి నానీ దాడి కేసులో ఇప్పటి వరకూ 13 మంది అరెస్ట్ చేశారు.. ఇందులో ప్రధాన నిందితులిద్దరూ కూడా ఉన్నారు. మిగిలిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.. ఇక చంద్రగిరిలో 144 సెక్షన్ నిషేదాజ్ఞలు అమలు చేస్తున్నారు.. అలాగే టిడిపి, వైసిపి నేతలెవ్వరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని పోలీసులు కోరారు.. అలాగే వారి ఇళ్ల వద్ద భారీగా పోలీసులను మోహరించారు..

# బొంబాయి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 4వ టెక్నాలజీ ఇన్నోవేషన్ ఇన్ సైబర్-ఫిజికల్ సిస్టమ్స్ (టిప్స్) వర్క్‌షాప్ నిర్వహణ




న్యూఢిల్లీ, మే 16 :4వ టెక్నాలజీ ఇన్నోవేషన్ ఇన్ సైబర్-ఫిజికల్ సిస్టమ్స్ (టిప్స్) వర్క్‌షాప్ మే 13న బొంబాయి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించారు. ఇది ద్వై-వార్షిక వర్క్‌షాప్. దీనిలో 25 టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌లున్నాయి. ప్రతి హబ్ లో టిఐహెచ్ లు సాధించిన పురోగతి, విజయాలను ప్రదర్శించారు. సైబర్-ఫిజికల్ సిస్టమ్స్ డొమైన్‌లో ప్రభుత్వం, స్టార్టప్‌లు, పెట్టుబడిదారులు, విద్యాసంస్థలు, పరిశ్రమలతో సహా అన్ని వాటాదారులకు పరస్పరం సంభాషించడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, అత్యాధునిక సాంకేతిక అభివృద్ధిని చూసేందుకు ఇది ఒక వేదిక.

ప్రారంభ వేడుకలో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి ప్రొఫెసర్ అభయ్ కరాండికర్ మాట్లాడుతూ, "సైబర్-భౌతిక వ్యవస్థలు పెరుగుతున్న విస్తృత డిజిటల్ ప్రపంచంలో మరింత ప్రాముఖ్యత సంతరించుకుంటున్న ప్రాంతాన్ని సూచిస్తాయి. సమీప భవిష్యత్తులో మన ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలను నడిపిస్తాయి. " 25 టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌లు ప్రత్యేకమైన కార్యక్రమాల ద్వారా అంతరాయం కలిగించే సాంకేతికతలను అందిస్తున్నాయి" అని ఆయన అన్నారు.

టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్‌లు ప్రీమియర్ అకాడెమిక్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఉన్నాయి. ఆర్ అండ్ డి కోసం సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందిస్తూ, ఈ టిఐహెచ్ లు సాంకేతికత అభివృద్ధి, అనువాదాన్ని అభివృద్ధి చేయడం, మానవ వనరులు, నైపుణ్యాల అభివృద్ధిని ప్రోత్సహించడం, వ్యవస్థాపకత, స్టార్ట్-అప్‌లను ప్రోత్సహించడం, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ (సీపీఎస్)లో అంతర్జాతీయ సహకార పరిశోధన ప్రయత్నాలను సులభతరం చేయడం కోసం అంకితం అయ్యాయి. ఈ సందర్భంగా విడుదల చేసిన సంకలనంలో కొన్ని హబ్‌లకు చెందిన స్టెల్లార్ టెక్నాలజీలను ప్రదర్శించారు. వీటిలో పంట, నేల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడానికి స్మార్ట్ ఐఓటి సొల్యూషన్‌లు, మధుమేహం ముందస్తు హెచ్చరిక, నిర్వహణ కోసం స్మార్ట్ ప్యాచ్, ఐఐటీ బాంబే టిఐహెచ్ నుండి; 24ఛ7 సైబర్ బెదిరింపుల పర్యవేక్షణ కోసం ఐటి-ఓటి సెక్యూరిటీ ఆపరేషన్ సెంటర్, ఐఐటీ కాన్పూర్, సి3ఐ హబ్ నుండి నగరాల్లో డెవలప్‌మెంట్ రైట్స్ సర్టిఫికెట్ల (డిఆర్ సి లు) సురక్షితమైన, పారదర్శకమైన ట్యాంపర్ ప్రూఫ్ నిల్వ, నిర్వహణ కోసం బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ-ఆధారిత సిస్టమ్; ఐఐటీ మద్రాస్ ప్రవర్తక్ టెక్నాలజీస్ ఫౌండేషన్ నుండి మారుమూల ప్రాంతాల్లో కంటిశుక్లం శస్త్రచికిత్సల కోసం 5జి ల్యాబ్, స్టాండర్డైజేషన్ ఎఫెక్ట్ ల్యాబ్ ఉ ఆప్టిమైజ్డ్ మొబైల్ సర్జికల్ యూనిట్; స్వయంప్రతిపత్త వాహనాలు ? ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన టిహాన్ ఫౌండేషన్ నుండి మ్యాప్ ఆధారిత నావిగేషన్; జీవవైవిధ్య సెన్సార్ ఏఐ-రోపర్ అవధ్ ఫౌండేషన్ పశు గణ పర్యవేక్షణకు పవర్డ్ లైవ్‌స్టాక్ మేనేజ్‌మెంట్ సిపిఎస్.

రెండు రోజుల వర్క్‌షాప్ ద్వారా హబ్‌లు ఒకరి విజయగాథలు మరియు వైఫల్యాల నుండి మరొకరు నేర్చుకున్నాయి. వర్క్‌షాప్‌లో వెంచర్ క్యాపిటలిస్ట్‌లకు ఉత్పత్తులు మరియు సాంకేతికతలను ప్రదర్శించడానికి పెట్టుబడిదారుల పిచ్, ఫండింగ్ కోసం ఏంజెల్ ఇన్వెస్టర్లు, హబ్‌లు అభివృద్ధి చేసిన అత్యాధునిక అంతరాయం కలిగించే సాంకేతికతలను ప్రదర్శించే టెక్ ఎక్స్‌పో కూడా ఉన్నాయి.

# న్యూ ఢిల్లీ లో ఆరంభం కానున్న భారతదేశం లోని అతిపెద్దనైపుణ్య ప్రధానమైన పోటీ

న్యూఢిల్లీ, మే 16 :నైపుణ్యం తాలూకు అత్యున్నతమైన ప్రమాణాల ను వెల్లడి చేయడానికి రూపొందించినటువంటి దేశం లోని అతి పెద్ద నైపుణ్య ప్రధానమైన పోటీ "ద ఇండియాస్కిల్స్ కాంపిటీశన్ 2024" 2024 మే నెల 15 వ తేదీ నాడు మొదలవనుంది. నైపుణ్యాభివృద్ధి మరియు నవ పారిశ్రామికత్వం ల మంత్రిత్వ శాఖ (ఎమ్ఎస్‌డిఇ) దీనికి సంబంధించిన ఒక ప్రారంభ కార్యక్రమాన్ని న్యూ ఢిల్లీ లోని ద్వారక లో గల యశోభూమి లో ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమం లో 30 కి పైగా రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల కు చెందిన 900 మంది కి పైగా విద్యార్థుల తో పాటు 400 మంది కి పైగా పరిశ్రమ రంగ నిపుణులు పాలుపంచుకోనున్నారు.

నాలుగు రోజుల పాటు సాగేటటువంటి ఇండియాస్కిల్స్ మాధ్యం ద్వారా అభ్యర్థుల కు విభిన్నమైన నైపుణ్యాల ను మరియు ప్రతిభ ను 61 విభాగాల లో చాటేందుకు ఒక జాతీయ వేదిక ను అందిస్తున్నది. ఈ నైపుణ్యాల లో సాంప్రదాయికమైనటువంటి చేతిపనులు మొదలుకొని, అత్యాధునిక సాంకేతికత లు చోటు చేసుకోనున్నాయి. 47 విధాలైన నైపుణ్య ప్రధాన పోటీల ను ఆన్ సైట్ లో నిర్వహించనుండగా, 14 రకాల నైపుణ్య పోటీల ను ఆఫ్ సైట్ మాధ్యం లో నిర్వహించనున్నారు. ఆఫ్ సైట్ వేదికల లో అత్యుత్తమ మౌలిక సదుపాయాల లభ్యత ను దృష్టి లో పెట్టుకొని కర్నాటక, హరియాణా, ఉత్తర్ ప్రదేశ్ మరియు గుజరాత్ లను లెక్క లోకి తీసుకొన్నారు. విద్యార్థులు డ్రోన్ ద్వారా చిత్ర నిర్మాణం, వస్త్రాల నేత పని, తోలు ను ఉపయోగించి పాదరక్షల తయారీ, మరి అలాగే ప్రోస్థెటిక్స్ - (కృత్రిమ అవయవాల) రూపాలంకరణ వంటి తొమ్మిది నైపుణ్యాల ను కూడా ప్రదర్శించనున్నారు.

జాతీయ స్థాయి పోటీ లో పాల్గొనే విద్యార్థుల కు ఐటిఐ లు, ఎన్ఎస్‌టిఐ లు, పాలిటెక్నిక్ లు, ఇంజినీరింగ్ సంస్థ లు, నర్సింగ్ సంస్థ లు మరియు బయోటెక్నాలజీ సంస్థల లో శిక్షణ ను ఇవ్వడమైంది. ఇది ప్రస్తుత స్కిల్ నెట్ వర్క్ లో భారతీయ యువత కు లభిస్తున్న అంతర్జాతీయ ప్రమాణాల తో కూడిన శిక్షణ కు ప్రమాణం గా ఉంది.

ఇండియాస్కిల్స్ లో విజేతలు గా నిలచే వారు పరిశ్రమ లో సర్వశ్రేష్ఠ శిక్షకుల సహాయం తో 2024 సెప్టెంబర్ లో ఫ్రాన్స్ లోని ల్యోన్ లో జరుగనున్న వరల్డ్ స్కిల్స్ పోటీ లో పాల్గొనేందుకు గాను సన్నద్ధులు అవుతారు. వరల్డ్ స్కిల్స్ కాంపిటీశన్ లో 70 కి పైగా దేశాల కు చెందిన 1,500 మంది పోటీదారులు పాల్గొననున్నారు.

కార్యక్రమాన్ని గురించి నైపుణ్యాభివృద్ధి మరియు నవ పారిశ్రామికత్వం ల మంత్రిత్వ శాఖ (ఎమ్ఎస్‌డిఇ) కార్యదర్శి శ్రీ అతుల్ కుమార్ తివారి మాట్లాడుతూ, ఇండియాస్కిల్స్ కాంపిటీశన్ నైపుణ్యవంతులు అయిన యువత కు అవకాశాల తాలూకు నూతన మార్గాల ను తెరవడం ద్వారా సాంప్రదాయకమైన ఎల్లల కు అతీతం గా కలల ను కనేందుకు మరియు ప్రపంచ రంగ స్థలం లో వారి యొక్క నైపుణ్యాల ను ప్రదర్శించేందుకు వారికి సాధికారిత ను కల్పిస్తుంది అన్నారు. అంతేకాకుండా, ఈ కార్యక్రమం దేశ నిర్మాణం లో నైపుణ్యాలు మరియు పనితనం యొక్క అమూల్యమైన పాత్ర ను ఒక ఉత్సవం వలె ఆవిష్కరిస్తుందని, దీనితోపాటుగా శరవేగం గా రూపుదాల్చుతున్న సాంకేతిక పురోగతి మరియు త్వరిత గతి న మారిపోతున్న ప్రపంచ ధోరణుల నడుమ దేశం యొక్క భవిష్యత్తు కు రూపురేఖల ను సంతరించడం లో నైపుణ్యాభివృద్ధి పోషించగల అంతర్నిహిత భూమిక కు కూడా ప్రతీక గా ఉంటుందని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం ఈ కార్యక్రమం లో పాలుపంచుకొనే వ్యక్తులు నేశనల్ క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ నుండి క్రెడిట్స్ ను సంపాదించుకొనే అవకాశాన్ని కూడా దక్కించుకోనున్నారు. వరల్డ్ స్కిల్స్, ఇంకా ఇండియాస్కిల్స్ పోటీ లు రెండిటి లో పెల్లుబుకే అన్ని నైపుణ్యాల ను నేశనల్ స్కిల్స్ క్వాలిఫికేశన్ నెట్ వర్క్ (ఎన్ఎస్‌క్యుఎఫ్) తో జాగ్రత్తగా అనుసంధానించడమైంది. కార్యక్రమం లో పాలుపంచుకొనే వారు నేర్చుకొనే అంశాల ద్వారా వారు ఎంపిక చేసుకొన్న రంగాల లో మంచి వృద్ధి కి అవకాశం ఉన్న ఉద్యోగ జీవనాన్ని గడిపేందుకు కూడా అవకాశాన్ని కలుగజేస్తుంది. మొట్టమొదటి సారిగా ఇండియాస్కిల్స్ లో క్యూరెన్సియా అనే పేరు పెట్టిన పోటీ ప్రధానమైన సమాచార వ్యవస్థ కు స్థానాన్ని కల్పించడమైంది.

పోటీ కోసం దాదాపు గా 2.5 లక్షల మంది అభ్యర్థులు వారి పేరుల ను స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ (ఎస్ఐడిహెచ్) పోర్టల్ లో నమోదు చేసుకొన్నారు. వారందరిలో నుండి 26,000 మంది ని ప్రీ-స్క్రీనింగ్ ప్రక్రియ మాధ్యం ద్వారా తాత్కాలికం గా ఎంపిక చేయడం జరిగింది. ఈ డేటా ను రాష్ట్ర స్థాయి పోటీ మరియు జిల్లా స్థాయి పోటీ లను నిర్వహించడం కోసం రాష్ట్రాల కు వెల్లడి చేయడమైంది. ఆయా పోటీల లో 900 మంది కి పైగా విద్యార్థుల ను ఇండియాస్కిల్స్ జాతీయ పోటీ కోసం ఎంపిక చేయడమైంది.

ఎంపిక ప్రక్రియ అంతాను అభ్యర్థుల లో పోటీ తాలూకు భావన ను అంకురింప చేయడం ఒక్కటే కాకుండా యువత లో నైపుణ్యాభివృద్ధి మరియు వృత్తి ప్రధానమైన శిక్షణ ల పరంగా మహత్వాకాంక్షల ను పెంచి పోషించుకోవడం లో కూడాను ఒక కీలకమైన పాత్ర ను పోషిస్తున్నది. వేరు వేరు అవకాశాల ను అందించడం ద్వారా పోటీ ఉన్నప్పటికీ పరస్పరం సమన్వయ భరితమైన వాతావరణాన్ని ఈ కార్యక్రమం కల్పించనుంది. అది ఎలాగంటే, రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు, పరిశ్రమ రంగం మరియు విద్య రంగం ల క్రియాత్మక భాగస్వామ్యం తో పాటు గా ఈ విధమైన నైపుణ్య పోటీ అనేది ఒక కుశల శ్రమశక్తి కి సంబంధించిన ఒక దృఢమైన పునాది ని సిద్ధం చేస్తుంది కాబట్టి. మరి, దీని వల్ల జాతీయ ప్రగతి మరియు నూతన ఆవిష్కరణల కు ప్రోత్సాహం లభించగలదు.

ఇండియాస్కిల్స్ తో యువత లో ఆకాంక్షలు అంకురించగలవన్న ఆశ తో పాటు భారతదేశాని కి వాస్తవిక నైపుణ్య నాయకులు కూడా లభించనున్నారు. వారు ఆ తరువాత 'న్యూ ఇండియా' కు ప్రచారకర్తలు గా కూడా పాటుపడనున్నారు.

ఈ సంవత్సరం, 'ఇండియా స్కిల్స్' కు టొయోటా కిర్లోస్కర్, ఆటోడెస్క్, జెకె సిమెంట్, మారుతి సుజుకీ, లింకన్ ఇలెక్ట్రిక్, నేమ్‌టెక్, వేగా, లారియల్, శ్నాయిడర్ ఇలెక్ట్రిక్, ఫెస్టో ఇండియా, ఆర్ట్ మిస్, మేదాంత మరియు సిగ్నియా హెల్త్ కేయర్ ల వంటి 400 కు పైగా పరిశ్రమ మరియు విద్య రంగాల భాగస్వామ్య సంస్థల సమర్థన దక్కింది.

# భారతదేశాన్ని ఎమ్ఐసిఇ కార్యకలాపాల కు ఒక ప్రముఖగ్లోబల్ హబ్ గా చాటిచెప్పడం కోసం ఐఎమ్ఇఎక్స్, ఫ్రేంక్ ఫర్ట్ 2024 లో పాలుపంచుకొంటున్న పర్యటన మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, మే 16 :భారత ప్రభుత్వ పర్యటన మంత్రిత్వ శాఖ 2024 మే నెల 14 వ తేదీ మొదలుకొని 16 వ తేదీ వరకు ఐఎమ్ఇఎక్స్ ఫ్రేంక్ ఫర్ట్ లో పాలుపంచుకొంటున్నది. ప్రపంచ బజారు లో అగ్రగామి ఎమ్ఐసిఇ (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్ ఎండ్ ఎగ్జిబిశన్స్) గమ్యస్థానం వలె భారతదేశం యొక్క సామర్థ్యాన్ని చాటుతూ ఉత్ప్రేరకం వలె పనిచేయాలన్నదే పర్యటన మంత్రిత్వ శాఖ యొక్క లక్ష్యం గా ఉంది. దీని కోసం దేశం లో పెద్ద సంఖ్య లో కార్యక్రమాల ను మరియు సమ్మేళనాల ను నిర్వహించడం జరుగుతుంది.

ఐఎమ్ఇఎక్స్ అనేది గ్లోబల్ ఈవెంట్స్ ఇండస్ట్రి కి ఒక కేంద్రం గా ఉంది. ఐఎమ్ఇఎక్స్ మాధ్యం వృత్తికుశలురు అందరి కి వ్యాపారాల ను వృద్ధి చెందింప చేసుకొనే, నిష్ఠపూర్ణమైన సంబంధాల ను పెంపొందింపచేసుకొనే మరియు విశిష్టమైనటువంటి సమాచారాన్ని తెలుసుకొనేందుకు ఉపయోగకరమైనటువంటి , లాభప్రదమైనటువంటి అవకాశాల ను ప్రసాదిస్తున్నది.

మంత్రిత్వ శాఖ రుతువుల ప్రభావాన్ని ఎదుర్కోవడం మరియు భారతదేశాన్ని సంవత్సరం పొడవునా 365 రోజులు పాటు చక్కని గమ్యస్థానం గా చాటి చెప్పడం కోసం ఎమ్ఐసిఇ ని ఒక ముఖ్య రంగం గా గుర్తించింది. ఈ ప్రయాస కు అనుగుణం గా, మంత్రిత్వ శాఖ 'ఇన్‌క్రెడిబిల్ ఇండియా' (అతుల్య భారత్) ప్రచార ఉద్యమం లో ఒక సబ్-బ్రాండ్ గా 'మీట్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని పరిచయం చేసింది. ఈ సబ్ బ్రాండ్ ఉద్దేశ్యమల్లా ప్రచార కార్యక్రమాల ను చేపడుతూ భారతదేశాన్ని ఒక ఉన్నత స్థాయి కనెక్టివిటీ, అత్యధునాతనమైనటువంటి మౌలిక సదుపాయాలు, చైతన్య భరితమైనటువంటి జ్ఞాన కేంద్రం మరియు విశిష్టమైనటువంటి పర్యటక కేంద్రాల ను కలిగినటువంటి ఒక ఎమ్ఐసిఇ గమ్యస్థానం గా ప్రపంచం ఎదుట నిలబెట్టాలి అనేది. ఇండియా కన్వెన్షన్ ప్రమోశన్ బ్యూరో ఇతర ఎమ్ఐసిఇ ప్రణాళిక కర్తలు, సమావేశాల నిర్వాహకులు మరియు డెస్టినేశన్ మేనేజ్ మెంట్ కంపెనీల తో కలసి పెవిలియన్ లో పాలుపంచుకొంది. భారత ప్రభుత్వ పర్యటన మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎమ్.ఆర్. సిరిన్ ఇండియన్ పెవిలియన్ ను ప్రారంభించారు. ఈ సందర్భం లో భారత ప్రభుత్వ పర్యటన మంత్రిత్వ శాఖ లోని ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

జి20 అధ్యక్ష బాధ్యతల ను భారతదేశం నిర్వహించిన కాలం లో, దేశ వ్యాప్తం గా 56 నగరాల లో 200 లకు పైగా సమావేశాల ను నిర్వహించడమైంది. తత్ఫలితం గా దేశీయ, అంతర్జాతీయ స్థాయిల లో పర్యటన రంగం లో వృద్ధి నమోదు అయింది. ఈ వేదిక ప్రపంచ స్థాయి లో భారతదేశం లోని సశక్తమైనటువంటి ఎమ్ఐసిఇ సంబంధి మౌలిక సదుపాయాలు మరియు భారతదేశం యొక్క సమృద్ధమైన సాంస్కృతిక, ప్రాకృతిక వారసత్వాన్ని ప్రభావవంతం అయిన రీతి న ఆవిష్కరించింది. ఈ జోరు అనంతరం, పర్యటన మంత్రిత్వ శాఖ సక్రియాత్మకం గా భారతదేశాన్ని ఎమ్ఐసిఇ కార్యకలాపాల కు ఒక ప్రముఖమైన గ్లోబల్ హబ్ గా బలం గా ముందుకు తీసుకుపోవడం లో నిమగ్నం అయింది. వాయు మార్గం ద్వారాను, రహదారుల మాధ్యం ద్వారాను దేశీయ సంధానం లో పెద్ద ఎత్తున పురోగతి తో పాటు, దేశం లోపల ప్రయాణ సౌలభ్యం వృద్ధి చెంది, ప్రజల కోసం క్రొత్త మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి. కార్యక్రమాలు మరియు నిర్వహణ తో భారతదేశం ఒక అగ్రగామి గమ్యస్థానం గా మారే దిశ లో దూసుకుపోతున్నది. 2022 వ సంవత్సరం లో ఆసియా పసిఫిక్ ప్రాంత దేశాల కు ఇంటర్‌నేశనల్ కాంగ్రెస్ ఎండ్ కన్వెన్షన్ అసోసియేశన్ (ఐసిసిఎ) ఇచ్చిన ర్యాంకుల లో భారతదేశం తొమ్మిదో ర్యాంకు లో ఉంది.

# కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్, మే 16 : ఒడిషా నుంచి హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని(అజీనినిజీఎతిబ )గురువారం రైల్లో ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. భువనేశ్వర్ నుంచి ముంబై వెళ్తున్న కోణార్క్ ఎక్స్‌ప్రెస్ జనరల్ బోగిలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో గంజాయిని పట్టుబడింది. ఖమ్మం నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు మహబూబాబాద్ వరకు ప్రయాణించి రెండు సూటు కేసుల్లో అక్రమంగా తరలివెలుతున్న 26 కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకున్నారు. నిందితు లు పరారీలో ఉన్నారని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

# బీజేపీ హయాంలో సంపన్నుల రుణాలు మాఫీ : ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ, మే 16 : చత్తీస్‌ఘఢ్, రాజస్తాన్ సహా తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రైతు రుణాలను మాఫీ చేశామని కానీ కాషాయ పాలకులు ఏం చేశారో ప్రజలు గమనించాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూపీలో ప్రియాంక ఎన్నికల సభల్లో మాట్లాడారు.

తాము రైతుల రుణాలు మాఫీ చేస్తే కాషాయ పాలకులు సంపన్నుల రుణాలు మాఫీ చేశారని చెప్పారు. ఆవుల గురించి బీజేపీ నేతలు మాట్లాడుతుంటారని, కానీ గోశాలల్లో గోవుల పరిస్థితి దయనీయంగా ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ఒడిషాలో ద్రవ్యోల్బణం, నిరుద్యోగం తీవ్ర స్థాయిలో ఉన్నాయని బీజేపీ, బీజేడీ లక్ష్యంగా అంతకుముందు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు.

ఒడిషాలో 24 ఏండ్లుగా నవీన్ పట్నాయక్ సీఎంగా ఉన్నారని, ఆయన హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని ఆరోపించారు. భువనేశ్వర్‌లో ఖర్గే గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇక్కడ పరిస్థితులను చక్కదిద్దాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో ప్రభుత్వాలను మార్చాలని పిలుపు ఇచ్చారు. ఒడిషా వెనుకబాటుతనానికి బీజేపీ, బీజేడీలు బాధ్యత వహించాలని అన్నారు.

# 50 ఏళ్ల మహిళతో 35 ఏళ్ల వ్యక్తి సహజీవనం.. ఆమెపై అనుమానంతో హత్య

లక్నో, మే 16 : వయసులో పెద్దదైన మహిళతో ఒక వ్యక్తి సహజీవనం చేస్తున్నాడు. అయితే ఆమెకు మరి కొందరితో సంబంధాలు ఉన్నాయని అనుమానించాడు. ఈ నేపథ్యంలో వారిద్దరి మధ్య గొడవ జరుగడంతో ఆ మహిళను హత్య చేశాడు. (ఓజీని ఐతిశ్రీశ్రీబ ఒతిలవ ఎని ఖజీతీబినివతీ) ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాలో ఈ సంఘటన జరిగింది. 50 ఏళ్ల వినీత భర్త మరణించాడు. దీంతో మూడేళ్ల నుంచి 35 ఏళ్ల గౌతమ్, ఆమె కలిసి సహజీవనం చేస్తున్నారు. నోయిడా సెక్టార్ 42లోని ఇంట్లో కలిసి ఉంటున్నారు.

కాగా, మరి కొందరు మగవారితో వినీతకు సంబంధాలు ఉన్నట్లు గౌతమ్ అనుమానించాడు. మంగళవారం రాత్రి ఈ విషయంపై వారిద్దరి మధ్య వాగ్వాదం, గొడవ జరిగింది. ఈ సందర్భంగా ఆగ్రహించిన గౌతమ్, వినీతను తీవ్రంగా కొట్టాడు. ఆమె అచేతనంగా పడిపోవడంతో ఆ ఇంటి నుంచి పారిపోయాడు. స్థానికులు వినీతను ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మరణించినట్లు డాక్టర్లు తెలిపారు.

మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వినీత మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడు గౌతమ్‌ను గుర్తించి అరెస్ట్ చేశారు. హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ట్రేడ్ లైసెన్స్ జారీ కోసం రూ.30 వేలు లంచం

## -ఏసీబీకి పట్టుబడ్డ వ్యవసాయాధికారి




మెదక్ మే 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ట్రేడ్ లైసెన్స్ జారీ కోసం రూ.30 వేలు లంచం తీసకుంటూ వ్యవసాయాధికారి ఏసీబీకి పట్టుబడ్డారు. ఈ సంఘటన మెదక్ జిల్లానర్సాపూర్ పట్టణంలో గురువారం చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ కె.సెదర్శన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం సాలూరా క్యాంప్ గ్రామానికి చెందిన రైతు వంగా నరేశ్ ట్రేడ్ లైసెన్స్ జారీ కోసం నర్సాపూర్ వ్యవసాయాధికారి అనిల్ కుమార్‌ను సంప్రదించాడు.దీనికి ఏవో అనిల్‌కుమార్ లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారని తెలిపారు. ప్రభుత్వ అధికారులు ప్రజల నుంచి లంచం తీసుకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారులను సంప్రదించాలని సూచించారు.

# కర్నూల్ జిల్లాలో అతిసారం-15మందికి అస్వస్థత



కర్నూల్, మే 16 : కర్నూల్ జిల్లాలో బండి ఆత్మకూరు మండల ంలోని ఎర్రగుంట్ల గ్రామంలో బుధవారం రాత్రి నుండి వాంతులు విరోచనాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. సుమారు 15 మంది నంద్యాల గవర్నమెంట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు.

కలుషితమైన త్రాగునీరు తాగడం వల్లే వాంతులు, విరోచనలు అవుతున్నాయని, ఇది అతిసారం కావచ్చని గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి భావన గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వైద్య సేవలు అందిస్తున్నారు.


తెలంగాణ సారస్వత పరిషత్తు
తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్

ఆహ్వానం



మాతృమూర్తి శ్రీమతి కోడూరు శాంతమ్మ స్మారక
బాల సాహిత్య సమ్మేళనం
2024 మే 29, 30 తేదీల్లో

వేదిక : డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం
తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణం
తిలక్‌రోడ్, అబిడ్స్, హైదరాబాద్

మొదటి సదస్సు
మధ్యాహ్నం 2 గంటలకు
'బడిలో తెలుగు భాష' చర్చా గోష్ఠి
విశిష్ట అతిథి
డా. దాసరి వెంకట రమణ
కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
అధ్యక్షులు
డా. వి.ఆర్. శర్మ ప్రముఖ బాలసాహితీవేత్త
పాల్గొనే ప్రముఖులు
శ్రీ బద్రి కూర్మారావు, డా. చిట్యాల దేవేంద్రప్ప, శ్రీ పుల్లా రామాంజనేయులు, డా. శారదా హన్మాండ్లు, డా. తూర్పింటి నరేష్ కుమార్, శ్రీమతి బాలబోయిన రమాదేవి
శ్రీ కూకట్ల తిరుపతి, శ్రీ గోపగాని రవీందర్, శ్రీమతి త్రిపురారి పద్మ, శ్రీమతి జి. శ్రీమతి, శ్రీ శీలం భద్రయ్య, శ్రీ గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ
శ్రీ సయ్యద్ షఫీ, శ్రీ చక్రవర్తుల శ్రీనివాస్, శ్రీ అక్షరం ప్రభాకర్, శ్రీ అరుణ బట్టువార్, శ్రీ కొండూరు పోతన
సమన్వయ కర్త : డా. ఉప్పల పద్మ అధ్యాపకులు,రాష్ట్ర విద్యా పరిశోధనా మండలి

సాయంత్రం 4 గంటలకు
రెండవ సదస్సు
"పత్రికలు - బాలసాహిత్యం' చర్చా గోష్ఠి
అధ్యక్షులు : శ్రీ బైస దేవదాసు 'నేటి నిజం' సంపాదకులు
విశిష్ట అతిథి : శ్రీ మణికొండ వేదకుమార్ 'బాల చెలిమి' సంపాదకులు
పాల్గొనే బాలల పత్రిక సంపాదకులు, పత్రికా రచయితలు
శ్రీ టి. వేదాంత సూరి (మొలక), శ్రీ యన్.కె. బాబు (నాని), శ్రీ రాజా (చెకుముకి), శ్రీ ప్రభాకర్ (చంపక్), డా. బి. మనోహరి (మూసి)
శ్రీ పొత్తూరి సుబ్బారావు (సాహితీ కిరణం), డా. నెమిలేటి కిట్టన్న (బాలల నేస్తం), శ్రీమతి రత్నమాధవి (గడుగ్గాయి), శ్రీ కంతేటి చంద్రప్రతాప్
సమన్వయకర్త : శ్రీ కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి ప్రముఖ బాలసాహితీవేత్త

సాయంత్రం 6 గంటలకు
మూడవ సదస్సు
'కథ చెప్పే కళ'
అధ్యక్షులు: శ్రీ చొక్కాపు వెంకటరమణ, కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
విశిష్ట అతిథి: శ్రీమతి కన్నెగంటి అనసూయ, కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత
పాల్గొనే కథకులు
డా. ఎం. హరికిషన్, శ్రీ ఎన్నవెళ్ళి రాజమౌళి, శ్రీ వంగపల్లి పద్మ
శ్రీమతి మనోజ, శ్రీమతి దివ్య, శ్రీమతి ఎ. ప్రమీల
శ్రీమతి సమ్మెట ఉమాదేవి, శ్రీ టి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీమతి కృష్ణ చైతన్య
సమన్వయ కర్త :శ్రీమతి రమాదేవి కులకర్ణి ప్రముఖ కవయిత్రి

30వ తేది ఉదయం 10గంటకు
నాల్గవ సదస్సు
"లలిత కళా పరిచయం"
అధ్యక్షులు : శాంతా రావు బాల వికాసకారులు
విశిష్ట అతిథి : డా. జి. అమృతలత విద్యావేత్త, ప్రముఖ రచయిత్రి
ప్రసంగాంశాలు - వక్తలు
సంగీతం - శ్రీమతి మాడభూషిణి రాజ్యలక్ష్మి సంగీత విద్వాంసురాలు
నృత్యం - కోకా విజయలక్ష్మి ప్రముఖ నర్తకి, నాట్యగురువు
నాటకం - శ్రీ బీచరాజు శ్రీధర్ ప్రముఖ రంగస్థల నటులు, దర్శకులు
చిత్రలేఖన శిల్పకళ - శ్రీ జె. వెంకటేశ్వర్లు (జెవి) ప్రముఖ చిత్రకారులు, జెఎన్టీయూ అధ్యాపకులు
జానపద కళలు - శ్రీ గజవెల్లి ఈశ్వర్ తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్యకళాశాల అధ్యాపకులు
సమన్వయకర్త : శ్రీ కోకిల నాగరాజు అధ్యాపకులు, కళాకారులు

మధ్యాహ్నం 12 గంటలకు
ఐదవ సదస్సు
"బాల సాహిత్యం - ప్రమాణాలు"
అధ్యక్షులు : శ్రీమతి ముంజులూరి కృష్ణకుమారి ప్రముఖ బాలసాహితీవేత్త
విశిష్ట అతిథి: శ్రీమతి మాడభూషి లలితా దేవి కన్వీనర్, మాడభూషి రంగాచార్య స్మారకట్రస్టు
పాల్గొనే బాలసాహితీవేత్తలు
శ్రీ టి.వి. రామకృష్ణ, డా. గంగిశెట్టి శివకుమార్, డా. కందేపి రాణి ప్రసాద్, డా. సిరి, డా. సాగర్ల సత్తయ్య, శ్రీ ఉంద్రాళ్ళ రాజేశం
శ్రీ పుప్పాల కృష్ణమూర్తి, డా. బి.వి.ఎన్. స్వామి, శ్రీ పైడిమర్రి రామకృష్ణ, శ్రీ మాచిరాజు కామేశ్వరరావు, శ్రీ ఆర్.సి. కృష్ణస్వామి, శ్రీ కొత్తపల్లి సురేశ్
సమన్వయకర్త : డా. అమరవాది నీరజ బాల సాహితీవేత్త
భోజన విరామం

ఆరో సదస్సు
మధ్యాహ్నం 2.30 గంటలకు
"బాల సాహిత్యం - గ్రంథాలయాలు"
అధ్యక్షులు : శ్రీ సి.ఎ. ప్రసాద్ బాల సాహితీవేత్త
విశిష్ట అతిథి : శ్రీ శీల అవిలేను స్వచ్ఛంద గ్రంథాలయ నిర్వాహకులు
పాల్గొనే బాల సాహితీవేత్తలు, గ్రంథాలయ నిర్వాహకులు
డా. వాసరవేణి పర్శరాములు, శ్రీ డి. ప్రవీణ్ శర్మ, శ్రీ కందుకూరి భాస్కర్, శ్రీ రాచర్ల రమేష్, శ్రీ ఎస్. వెంకటనారాయణ, శ్రీమతి సబ్బని సుమిత్రాదేవి
శ్రీ కిలపర్తి దాలినాయుడు, శ్రీ కూచిమంచి నాగేంద్ర, శ్రీ పోరెడ్డి అశోక్, శ్రీ మెందు మహేశ్వర్, శ్రీమతి గద్వాల కిరణ్ కుమారి, శ్రీ దుర్గం బైతి
సమన్వయం : డా. కాసర్ల నరేష్ రావు బాల సాహితీవేత్త, రచయిత

సాయంత్రం 4.30 గంటలకు
సమాపనోత్సవం
అధ్యక్షులు
ఆచార్య ఎల్లూరి శివారెడ్డి
అధ్యక్షులు, తెలంగాణ సారస్వత పరిషత్తు
ముఖ్య అతిథి
శ్రీమతి ఎం. రాధారెడ్డి
డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర విద్యా పరిశోధన మండలి (ఎస్.సి.ఈ.ఆర్.టి.)
విశిష్ట అతిథి
శ్రీమతి పాలడుగు సరోజినీ దేవి
సంయుక్త సంచాలకులు, మోడల్ స్కూల్స్, తెలంగాణ ప్రభుత్వం
గౌరవ అతిథి
డా. పత్తిపాక మోహన్
దక్షిణప్రాంత అధికారి, నేషనల్ బుక్ ట్రస్ట్, భారత ప్రభుత్వం

ఈ కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానిస్తున్నాం.

డా. జె. చెన్నయ్య
ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సారస్వత పరిషత్తు

# ఉప్పల్‌లో భారీ వర్షం.. ఆందోళనలో అభిమానులు

హైదరాబాద్, మే 16 :ఐపీఎల్ 2024 సీజన్‌లో భాగంగా ఉప్పల్ వేదికగా మరి కాసేపట్లో ప్రారంభం కావాల్సిన సన్‌రైజర్స్ హైదరాబాద్ -గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌కు భారీ అడ్డంకి ఏర్పడింది. ఉప్పల్‌లో భారీ వర్షం కురుస్తుండటంతో ఈ మ్యాచ్‌పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ప్రస్తుతం ఉప్పల్ మైదానాన్ని కవర్లతో కప్పి ఉంచగా వర్షం గ్యాప్ లేకుండా పడుతోంది. మరో రెండు గంటల పాటు ఇదే పరిస్థితి ఇలానే ఉంటే ఈ మ్యాచ్ రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే మైదానంలోకి వర్షపు నీరు భారీగా చేరింది. వర్షం ఆగినా ఔట్ ఫీల్డ్ చిత్తడిగా మారే అవకాశం ఉంది. ఈ మ్యాచ్ రద్దయితే ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించనున్నారు. అప్పుడు ఎలాంటి సమీకరణాలు లేకుండా సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకోనుంది.

# దేశంలో పేదరికం పోవాలి, ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలి

## -షిర్డీలో సాయిబాబా ఆలయాన్ని దర్శించుకున్న చంద్రబాబు దంపతులు



షిర్డీ/అమరావతి మే 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి గురువారం మహారాష్ట్రలోని పలు ఆలయాలను దర్శించుకున్నారు. ముందుగా కొల్హాపూర్ ( లోని మహాలక్ష్మి ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం షిర్డీ కి వెళ్లి సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు చంద్రబాబుకు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనం అందజేశారు. షిర్డీలో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. దేశంలో పేదరికం పోవాలి, ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని, ఇది రాజకీయాల ద్వారా, ప్రభుత్వాల ద్వారా సాధ్యమని అందుకు ఆశీర్వదించాలని బాబాను కోరుకున్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో దానిని సాధిస్తామన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక ఏర్పాట్లు వేగవంతం చేయాలి:జిల్లాఎన్నికల అధికారి



ఖమ్మం, మే 16 :(నేటినిజం ప్రతినిధి) : వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక ఏర్పాట్లు వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో పోలింగ్ అధికారుల నియామకం, ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ ఈ నెల 27న, కౌంటింగ్ జూన్ 5న ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కు పోలింగ్ సిబ్బంది నియామకం చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 118పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన అన్నారు. 142మంది పివోలు, 142మంది ఏపీవోలు, 284మంది ఓపిఓ లు అవసరం ఉన్నట్లు, ఈ దిశగా సిబ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను పోలింగ్ విధులకు నియమించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణకు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఏఆర్వోల తో సమావేశమై ఏర్పాట్ల గురించి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎమ్మెల్సీ ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్నందున ఏ దశలోనూ తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 83879మంది పట్టభద్రుల ఓటర్లు నమోదుకాగా, ఇందులో 50676 మంది పురుషులు, 33199మంది మహిళలు, 4 గురు ట్రాన్సజెండర్లు ఉన్నారన్నారు. రిజర్వ్ తో కలుపుకొని 129బ్యాలెట్ బాక్సులు అవసరం ఉందని ఆయన తెలిపారు. 15ఫ్లయింగ్ స్క్వాడ్, 24 ఎంసిసి, 24ప్రత్యేక వీడియో బృందాల ఏర్పాటుచేసి, నిఘా పకడ్బందీగా చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవోలు, తహశీల్దార్లు సందర్శన చేసి, వసతుల కల్పన చూడాలన్నారు. బ్యాలెట్ పత్రాల తనిఖీకి బృందం పోలీస్ గార్డ్ తో వెళ్లి తీసుకొని రావాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ ఎంతో ముఖ్యమని, ఓటరుకు తమ ఓటుహక్కు ఎక్కడ ఉందో తెలియాలని, కావున 100శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉంటుందని, రిసిప్షన్ కేంద్రం నల్గొండలో వుండనున్నట్లు ఆయన అన్నారు. రూట్ల ఏర్పాటుకు కార్యాచరణ చేసి, రవాణా ప్రణాళికా చేయాలన్నారు. బందోబస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్ లు మదన్ గోపాల్, రాంబాబు, సత్యనారాయణ, ఎంవిఐ వెంకటరమణ, ఎస్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఎన్ఐసి కోఆర్డినేటర్ రాం ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఆహ్వానం


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ

సాహితీ జిగీష

సాహితీ, సాంస్కృతిక సంస్థ

రి.నెం.289/2022

సంయుక్త ఆధ్వర్యంలో




డా. పులిగడ్డ విజయలక్ష్మి

రచించిన

'సాహితీ చంద్రిక'

గ్రంథావిష్కరణ



తేది : 22-05-2024, బుధవారం, సా॥ 5.30 గం॥లకు

వేదిక : రవీంద్రభారతి సమావేశ మందిరం (మొదటి అంతస్తు), హైదరాబాద్.

ముఖ్య అతిథి & గ్రంథావిష్కర్త : డా॥ కె.వి.రమణాచారి గారు

ఐ.ఎ.ఎస్ (విశ్రాంత)

సభాధ్యక్షులు : డా॥ ఓలేటి పార్వతీశం గారు

పూర్వకార్యనిర్వహణాధికారి, దూరదర్శన్

గ్రంథ పరిచయ కర్త : డా॥ ఎం.దత్తాత్రేయ శర్మ గారు

విశ్రాంత ప్రధానాచార్యులు, గురుకుల విద్యాలయాల సంస్థ

విశిష్ట అతిథి : ఆచార్య వెలుదండ నిత్యానందరావు గారు

విశ్రాంతాచార్యులు, తెలుగు శాఖ ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఆత్మీయ అతిథి : ఆచార్య టి.గౌరీ శంకర్ గారు

పూర్వ రిజిస్ట్రార్, తెలుగు విశ్వ విద్యాలయం

గౌరవ అతిథి : డా॥ శంకరనారాయణ గారు

హాస్యావధాని

శ్రీ బండారుపల్లి రామచంద్రరావు, అధ్యక్షులు, సాహితీ జిగీష

శ్రీ రఘుశ్రీ, ఉపాధ్యక్షులు, సాహితీ జిగీష

డా॥ లలితవాణి, ప్రధాన కార్యదర్శి, సాహితీ జిగీష


# మోదీ హయాంలో పెచ్చుమీరిన నిరుద్యోగం, పేదరికం : తేజస్వీ యాదవ్

న్యూఢిల్లీ, మే 16 : ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని నాశనం చేశారని బిహార్ మాజీ డిప్యూటీ సీఎం, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ మండిపడ్డారు. ధరల భారం, నిరుద్యోగం, పేదరికం పెరుగుతున్నాయని మోదీ దేశాన్ని సమర్ధవంతంగా నడపడంలో ఘోరుంగా విఫలమయ్యారని అన్నారు.

మతం పేరుతో ప్రజల్లో చిచ్చుపెట్టేందుకు కాషాయ పాలకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాగా, తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రైతు రుణాలను మాఫీ చేశామని కానీ కాషాయ పాలకులు ఏం చేశారో ప్రజలు గమనించాలని అంతకుముందు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు.

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా యూపీలో ప్రియాంక ఎన్నికల సభల్లో మాట్లాడారు. తాము రైతుల రుణాలు మాఫీ చేస్తే కాషాయ పాలకులు సంపన్నుల రుణాలు మాఫీ చేశారని చెప్పారు. ఆవుల గురించి బీజేపీ నేతలు మాట్లాడుతుంటారని, కానీ గోశాలల్లో గోవుల పరిస్థితి దయనీయంగా ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

# భారత్ చంద్రుడిపై అడుగుపెడుతుంటే.. మన పిల్లలు మురికి కాలువల్లో పడి చస్తున్నరు.. పాక్ ఎంపీ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, మే 16 : ఓ వైపు భారత్ చంద్రుడిపై అడుగుపెడుతుంటే.. పాక్‌లో పిల్లలు గట్టర్లలో పని చనిపోతున్నారని పాకిస్థాన్ ఎంపీ సయ్యద్ ముస్తాఫా కమల్ అన్నారు. పాకిస్థాన్ రాజకీయ పార్టీ ముత్తాహిదా క్వామీ మూవ్‌మెంట్ పాకిస్థాన్ (ఓఖిఓ-ఖ) ఎంపీ సయ్యద్ ముస్తఫా కమల్ పాకిస్థాన్ పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ దేశ సమస్యలను ప్రస్తావించారు. బుధవారం జాతీయ అసెంబ్లీలో మాట్లాడారు. 'ప్రపంచం చంద్రుడి మీదకు వెళ్తున్నది. ఇక్కడ కరాచీ పరిస్థితి ఏంటంటే.. చాలా మంది చిన్నారులు తెరిచిన మురికి కాల్వల్లో పడి ప్రాణాలు కోల్పోతున్నారు. అదే సమయంలో భారత్ చంద్రుడిపై ల్యాండ్ అయిందన్న వార్తలు వస్తున్నాయి.

ఇక్కడ కరాచీలో ఓ పిల్లాడు కాలువలో పడి మరణించినట్టు వార్తలు వస్తున్నాయి. ప్రతీ మూడో రోజూ ఇలాంటి వార్తలు సర్వసాధారణంగా మారాయి' అంటూ పాక్‌లోని పరిస్థితులపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కరాచీలోని మంచినీటి కొరతపై స్పందించారు. 'కరాచీ పాకిస్థాన్‌కు ఆదాయ ఇంజిన్. దేశంలో రెండు ఓడరేవులు ఉన్నాయి. రెండూ కరాచీలోనే ఉన్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఇది దేశానికి గేట్‌వే. కరాచీకి 15 ఏళ్లుగా పరిశుభ్రమైన మంచినీరు అందడం లేదు. మంచినీళ్ల ట్యాంకు సైతం చోరీకి గురవుతున్నాయి. నీటి మాఫియా ట్యాంకుల నీళ్లు కరాచీ ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకుంటుంది' అన్నారు.

సింధ్ ప్రావిన్స్‌లో దాదాపు 70లక్షల మంది పిల్లలు పాఠశాలలకు వెళ్లడం లేదని.. జాతీయ స్థాయిలో 2.6కోట్లుగా ఉందన్నారు. కరాచీ సింధ్ ప్రావిన్స్ రాజధాని. 48వేల పాఠశాలలున్నాయని.. 11వేల పాఠశాలలు ఖాళీగా ఉన్నట్లు నివేదిక తెలుపుతుందని.. దేశంలో 2.62 కోట్ల మంది పిల్లలు బడికి వెళ్లడం లేదని.. ఇది 70 దేశాల్లోని జనాభా కంటే ఎక్కువని వాపోయారు. చదువుకోని పిల్లలు దేశ ఆర్థికాభివృద్ధి మొత్తాన్ని నాశనం చేస్తున్నారని కమల్ పేర్కొన్నారు. మౌలానా ఫజ్లుర్ రెహ్మాన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. భారత్, పాకిస్థాన్ కలిసి స్వాతంత్ర్యం పొందాయనీ.. కానీ నేడు (భారత్) అగ్రరాజ్యంగా ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నారు.. తాము కలలు కంటున్నామన్నారు. ఈ క్రమంలోనే ముస్తాఫా కమల్ స్పందించారు.

# బేగంపేట ఫ్లై ఓవర్‌పై కారు బీభత్సం..



హైదరాబాద్, మే 16 :హైదరాబాద్‌లోని బేగంపేట ఫ్లై ఓవర్‌పై ఓ కారు బీభత్సం సృష్టించింది. కారు పంజాగుట్ట నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తుండగా బేగంపేట ఫ్లై ఓవర్‌పై డివైడర్‌ను ఢీకొట్టింది. ఆ తర్వాత కారు ట్రావెల్ బస్సును ఢీకొని ఫ్లై ఓవర్ గోడను రివర్స్‌లో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. కారు డ్రైవర్‌తో పాటు మహిళకు గాయాలయ్యాయి.

ఈ ఘటనతో ఫ్లై ఓవర్‌పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫ్లైఓవర్‌లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అయితే మితిమీరిన వేగం కారణంగా కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు తెలుసోంది. ఈ ప్రమాదం పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జూన్ 9 న సీఎంగా జగన్ రెండోసారి ప్రమాణం : మంత్రి బొత్స

అమరావతి, మే 16 : ఏపీ ఎన్నికల్లో మరోసారి వైసీపీ విజయఢంకా మ్రోగించనుందని మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జూన్ 9న రెండోసారి ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా విశాఖలో చేయనున్నారని తెలిపారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

జగన్ ఆదేశాల మేరకు ఎన్నికల్లో వైసీపీ శ్రేణులు పూర్తిగా సంయమనం పాటించారని తెలిపారు. అన్నింటిని క్షుణ్ణంగా తెలుసుకుని, అవగాహన పెంచుకుని పథకాలు ప్రారంభిస్తారని తెలిపారు. విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. పోలింగ్ రోజున మహిళలు, వృద్ధులు, యువకులు భారీ సంఖ్యలో వచ్చి అధికార వైసీపీకి ఓట్లు వేశారని తెలిపారు. ప్రజల్లో చైతన్యం రావడం వల్లే రాష్ట్రంలో పోలింగ్ శాతం పెరిగిందని బొత్స పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఓటమి పాలవుతున్నా చంద్రబాబు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు.

# ఏపీలో ఇసుక తవ్వకాల కొనసాగింపుపై మండిపడ్డ సుప్రీం కోర్టు

న్యూ డిల్లీ /అమరావతి మే 16 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఏపీలో ఇసుక తవ్వకాల కొనసాగింపుపై సుప్రీం కోర్టు మండిపడింది . కోర్టు ఆదేశాలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఈ సందర్భంగా ఏపీ అధికారులకు మార్గదర్శకాలను విడుదల చేసింది. ఫిర్యాదు స్వీకరణ, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో పోలీసు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని, టోల్‌ఫ్రీ నంబర్, ఈ మెయిల్ ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించింది. కేంద్ర అధికారులు గుర్తించిన మైనింగ్ ప్రదేశాల వివరాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేసి ఎన్జీటీకి సహకరించాలని స్పష్టం చేసింది. జూన్ 9లోపు ఆదేశాల అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్ సమర్పించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను జులై 15కి వాయిదా వేసింది .

# రైతులకు 500 బోనస్ ధర చెల్లించాలి

## -జడ్పీ చైర్ పర్సన్ కొండ అరుణ


## - బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

రాజన్న సిరిసిల్ల, మే 16 :(నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న రైతువ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పంటకు 500 రూపాయల బోనస్ వెంటనే ఇవ్వాలని వేములవాడ పట్టణంలోని బిఆరెస్ నేత చల్మెడ నివాసంలో నిరసన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ కొండ అరుణ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తెల్లారే వరిధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని, ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఇప్పుడు సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి మోసం చేయడమేనని అన్నారు. రైతన్న పండించిన పంటకు 500బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. వరి పంటకు 500 బోనస్, రుణమాఫీ అయ్యేవరకు రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటదన్నారు. అమలు కాని హామీలు ఇచ్చిఅధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంప్రజలను, రైతులను మోసం చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల రైతురుణమాఫీ చేస్తా అని ఇప్పటి వరకు చేయకపోవడం రైతుల మీద వారికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు

# శాత్రాజుపల్లిలో పిడుగుపాటు

## -ఒకరు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు

రాజన్న సిరిసిల్ల, మే 16 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్ పల్లిలో పిడుగుపాటుతో కంబల్ల శ్రీనివాస్ (30) అనే వ్యక్తి మృతి చెందగా, మరో నలుగురికి గాయాలు అయ్యాయి. స్థానికులు గాయాల పాలైన వారిని వేములవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వారిని పాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి పరామర్శించారు. అన్నివిధాలుగా అండగావుంటామన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పిడుగుపాటుతో



కంబల్ల శ్రీనివాస్ (30) అనే వ్యక్తి మృతి చెందగా వారి కుటుంబానికి అండగా ఉండి, ఆదుకుంటామన్నారు. ప్రభుత్వం వెంటనే వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

# రైతుల సంక్షేమం కేవలం కాంగ్రెస్ తోనే సాధ్యం

## - కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్

ఖమ్మం, మే 16 :(నేటినిజం ప్రతినిధి): రైతుల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని బీఆర్ఎస్ భజన బ్యాచ్ గగ్గోలు చూస్తుంటే గుర్తొచ్చి పిల్లను వెక్కిరించిందట అనే సామెత గుర్తుకువస్తోందని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ అన్నారు. కొనిజర్ల మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశములో మాట్లాడుతూ...కల్వకుంట్ల చంద్రశేఖరరావు పదేళ్ల పాలనలో ధాన్యం తడిస్తే కొనే దిక్కులేదని అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే పైసా సాయం లేదన్నారు. పంటల బీమా పథకం లేదు వరి కుప్పలపై రైతులు గుండెలు పగిలి చచ్చినా పట్టించుకున్న నాథుడు లేదు ఖమ్మంలో మిర్చికి ధర అడిగినందుకు గిరిజన రైతులకు బేడీలు వరంగల్ లో పత్తి రైతుల ఆత్మహత్యల గోస విన్నది లేదు. ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం 8 వేలపై చిలుకు రైతులు మరణిస్తే ప్రభుత్వంలో చలనం లేదు, రైతులకు ఎరువులు ఫ్రీ అని మోసం చేసి మొండి చేయి చూపితే తప్పు లేదు. 2018 ఎన్నికల మ్యానిఫెస్టోలో ఒక లక్ష రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి 2023 ఆగస్టు వరకు దాని ఊసే ఎత్తకుండా ఎన్నికలు వస్తున్నాయని మొదలు పెట్టిన రుణమాఫీ రైతుకు చేరనే లేదన్నారు, రైతులకు సంబంధించిన అన్ని సబ్సిడీలు బంద్ చేస్తే తప్పు లేదు. వరి వేస్తే ఉరేనని రైతులను బెదిరిస్తే అన్యాయం అన్నోడు లేదు కాంట కాడ దళారుల చేతివాటంతో క్వింటాలుకు 10 కేజీలు తరుగు పేరుతో దోచేసినా ఏనాడు పట్టించుకోని కేసీఆర్. సివిల్ సప్లై కార్పోరేషన్లో రూ.56 వేల కోట్ల అప్పుల పాలు చేసిన బీఆర్ఎస్ సర్కారు 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో ఒక వైపు స్కాములు మరోవైపు పది గంటలు కూడా నాణ్యమైన విద్యుత్ ఇవ్వని కేసీఆర్ ఇన్ని పాపాలు చేసి రైతుల పాలిట శాపాలుగా మారి ఇప్పుడు తగుదునమ్మా అని 100 రోజుల మా కాంగ్రెస్ పాలనలోనే రైతు భరోసా రూ.7,500 కోట్లు వేసి ఆగస్టు 15 లోపు రైతుకు రెండు లక్షల రుణమాఫీ కి కార్యాచరణ ప్రకటించినామన్నారు. వచ్చే పంట నుండి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్నామని అకాల వర్షాలతో నష్టపోయిన పంటలకు ఎకరాకు రూ.10 వేల పరిహారం ఇచ్చి పంటల బీమాకు శ్రీకారం చుట్టి ప్రతి పంటకు మద్దతు ధర ఇవ్వడానికి సిద్ధమైన ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడానికి మీకు ఎమైనా ఉందా అని ప్రశ్నించారు. రైతు సంక్షేమం గూర్చి రైతుల పక్షాన ఆలోచించే పార్టీ కేవలం మా కాంగ్రెస్ పార్టీ అని ఒక రైతు బిడ్డగా ఒక కాంగ్రెస్ నాయకునిగా గర్వంగా చెబుతున్నా అన్నారు.

# జీతాల కోసం ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగుల ఎదురు చూపు... ప్రభుత్వానికి విజ్ఞప్తి...



కరీంనగర్, మే 16 : (నేటినిజం ప్రతినిధి) కొత్త ప్రభుత్వం లో ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగుల అవస్థలు మరింత పెరిగాయని,దాదాపు 15వేల మంది ఎన్ హెచ్ ఎమ్ కింద పని చేస్తున్నారని, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని ఆర్.బి.ఎస్.కె మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలూ కష్ట పడుతూ ఎండల్ని సైతం లెక్క చేయక ప్రజలకు ఆరోగ్య సేవల్ని అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం అలసత్వం వహిస్తూ కేంద్ర ప్రభుత్వ నిధులు రావడం లేదంటూ జీతాలు సరిగా ఇవ్వడం లేదని,ఆరోగ్య శాఖ కమిషనర్ , ఆరోగ్య శాఖ మంత్రి , ఆరోగ్య ముఖ్య కార్య దర్శి , వివిధ మంత్రులు , ఎమ్మెల్యేలు ఎంత మందిని కలిసి వినతి పత్రాలు సమర్పించినా ఉద్యోగుల వెతలు తీరడం లేదన్నారు. ఇక మా పరిస్థితి ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారుఇంటి అద్దెలు, బ్యాంకు లోనులు, పిల్లల అవసరాలు, ఇంట్లో అవసరాలు తీర్చడానికి ఉద్యోగులు చాల ఇబ్బంది పడుతున్నారని, ఆరోగ్య సమస్యలు వస్తె కూడా సరియైన చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగులు ఉన్నారని , ప్రభుత్వం సత్వరం స్పందించి రెండు నెలల జీతాలు రిలీజ్ చేయాలని వెంటనే చెల్లించడానికి చర్యలు చేపట్టాలన్నారు. అలాగే హెల్త్ ఇన్సూరెన్స్, 5 నెలల పీ ఆర్సీ బకాయిలు ఇప్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమం లో ఆర్ బి ఎస్ కె మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. గుండ రవీందర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్.కుమార్, కోశాధికారి డా. దుర్గా ప్రసాద్ , గౌరవ అధ్యక్షులు డా.మోహన్ రావు గారు, పల్లె దవాఖాన వైద్యుల అధ్యక్షులు డా.పట్నం రవి కుమార్ , ఇంకా ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆశీస్సులు

ఖమ్మం, మే 16 :(నేటినిజం ప్రతినిధి): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సీనియర్ జర్నలిస్టు గట్టికొప్పుల ప్రశాంత్ రెడ్డి-సంధ్య కుమారులు ప్రహర్షిత్,ప్రద్యుత్ లకు తన ఆశీస్సులు అందజేశారు.

వారి పంచెకట్టు వేడుక ఖమ్మం ఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో బుధవారం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గురువారం ఉదయం బైపాస్ రోడ్డు సింహాద్రి నగర్ లోని ప్రశాంత్ రెడ్డి నివాసానికి వెళ్లి అక్షింతలు వేసి చిన్నారులు ప్రహర్షిత్,ప్రద్యుత్ లను ఆశీర్వదించారు.

వారి తల్లిదండ్రులు ప్రశాంత్ రెడ్డి-సంధ్య, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.